VISALAANDHRA Phone No. 5301

ఉదయం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందావివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
వెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 21 సంచిక 50 | విజయవాడ 17-5-71 సోమవారం | 6 పేజీలు 15 పై.

లోక్‌సభకు సుబ్రహ్మణ్యం పోటీ

కోయంబత్తూరు, మే 16

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం త్రిచూర్ జిల్లాలోని కరూర్ నియోజకవర్గం నుండిగాని, ధర్మపురి జిల్లాలోని కృష్ణగిరి నియోజకవర్గంనుండిగాని లోక్‌సభకు పోటీ చేయనున్నారు. ఈ విషయమై మూడు రోజులలో ఒక నిర్ణయం తీసుకొనటం జరగగలదని ఆయన నేడిక్కడ చెప్పారు.

తూర్పు బెంగాల్‌లో పార్లమెంటరీ సంస్థల పునరుద్ధరణ ఆవశ్యకత

ప్రపంచ శాంతిసంఘ పార్లమెంటరీ గ్రూప్ తీర్మానం

బుడాపెస్టు, మే 15

తూర్పు బెంగాల్‌లో పౌనరిక నిర్బంధానికి స్వస్తిచెప్పి, ప్రజాతంత్ర వాంఛలకు అనుగుణంగా పార్లమెంటరీ సంస్థలను పునరుద్ధరించాలని ప్రపంచ శాంతి సమితి పార్లమెంటరీ గ్రూప్ డిమాండ్ చేసింది

ఈ మేరకు భారత ప్రతినిధివర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని పార్లమెంటరీ గ్రూప్ ఏకగ్రీవంగా ఆమోదించింది

పాకిస్తాన్ సైనిక నియంతలు బంగ్లాదేశ్ ప్రజలపై సాగిస్తున్న మూకుమ్మడి హత్యాకాండ తీర్మానం తీవ్ర ఆందోళనను, ఆగ్రహాన్ని ప్రకటించింది

వసూలైన ఓటింగ్ ప్రతిపాదన పై పార్లమెంటరీ సంస్థల ద్వారా తమకు తాము పరిష్కరించుకునే ప్రాథమిక హక్కులను పాకిస్తాన్ ప్రజలకు నిరాకరించుటపట్ల విచారాన్ని ప్రకటించారు.

తీర్మానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, ప్రతినిధి అయిన భూపేష్‌గుప్తా ప్రతిపాదించారు. తీర్మానాన్ని యూరప్ పశ్చిమాసియా, ఆసియాఖండాల ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు జరిగే స్థిరీకరణ సమావేశంముందుకు యీ తీర్మానం వస్తుంది.

బంగ్లాదేశ్ ప్రజలకు సహాయం, సాయం భూతులు అందచేయాలని కోరే మరో తీర్మానాన్ని ట్రేడ్ యూనియనిస్టులు, యువజనులు, విద్యార్థులు, మహిళలు, న్యాయవాదులు, రైతుల గ్రూప్ సమావేశాలలో ఆమోదించారు.

బంగ్లాదేశ్ ప్రతినిధి డాక్టర్ సర్వర్ అలీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మేధావులను, ఉపాధ్యాయులను విద్యార్థులను సైన్యం ఎంపికగా కాల్చివేసిందో వివరించారు.

పార్లమెంటరీ గ్రూప్‌లో శ్రీ భూపేష్ గుప్తా తీర్మానాన్ని ప్రవేశపెడుతూ స్వాతంత్ర్యంకొరకు పోరాడుతున్న బంగ్లాదేశ్ ప్రజలకు బుడాపెస్టులో సమావేశమవుతున్న శాంతికాముకులు తోడ్పాటును ప్రకటించడం పోతే అది పెద్ద తప్పిదం కాగలదని అన్నారు. మూకుమ్మడి హత్యలను నిలుపుచేయాలని ప్రపంచ శాంతికాముకులు డిమాండ్ చేయాలన్నారు.

తూర్పు బెంగాల్‌ను అభివృద్ధి నిరోధక కూటమి కూడలిగా, సైనిక కేంద్రంగా వుండాలనేదే సామ్రాజ్యవాదులకాంక్ష. అందువలననే ప్రజల వాంఛలు రక్తసముద్రంలో కొట్టుకుపోతున్నాయి. దాదాపు 30లక్షలమంది శరణార్థులు భారతదేశంలో ప్రవేశించారు. దీనివలన అంతర్జాతీయ సమస్య ఉత్పన్నమయింది అని శ్రీ భూపేష్ పేర్కొన్నారు.

11 రైల్వే బిడ్జీల పేల్చివేత

రంగపూర్ రంగంలో విముక్తి సైన్యంచే

హార్దిబరి (కూచ్‌బిహార్), మే 16

తూర్పుబెంగాల్‌పై భారత్ ఏ నిర్ణయం తీసుకున్నా అది స్వతంత్ర మైందిగా ఉంటుందని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ అన్నారు.

శరణార్థుల శిబిరాల సందర్శన అనంతరం ఆమె ఇక్కడ ఒక వార్తా సమావేశంలో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రభుత్వం ప్రసంగించారు. ఈ విషయమై ఇతర దేశాల వద్ద గత రెండు రోజులుగా విముక్తి సేనలు 11 రైల్వే బిడ్జీలను 2 రోడ్డు బిడ్జీలను తగలబెట్టారు. అయితే బంగ్లాదేశ్‌కు భారత్ గుర్తింపు ఇస్తుందా? అన్న ప్రశ్నకు ఆమె సమాధానమివ్వలేదు.

అంతకుముందు హార్దిబరి, దేవాన్‌గండ్ల వద్ద ఆమె కాంతిశీకులు సుదీర్ఘంగా ప్రసంగించారు. మీరు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను బలపరిచినందుకు మిమ్మల్ని దాడించి, దేశం నుండి వెళ్ళగొట్టారు" అని ఆమె అన్నారు. మాకు మా స్వంత సమస్యలున్నాయి. అందువల్ల సహాయక కార్యక్రమాలు కొంత మేరకు కుంటుపడవచ్చు. అయితే మీకోసం భారత దేశం ఏమైనా, ఎంతయినా చేస్తుంది.

పాక్ హత్యాకాండను ఆమె ఎండగట్టారు. బెంగాలీలను మైనారిటీకి కుదించాలని పాక్ యత్నం, అయితే మీకు సాహసం, కృతనిశ్చయం, ఆశ వున్నాయి అంతిమ విజయం మీదే అని అన్నారు.

ఢాకాలో మతోద్రిక్తతలు రెచ్చగొట్టాలని పాక్ యత్నిస్తున్నది. అందుచేత కాంతిశీకులు, స్థానిక ప్రజలు అప్రమత్తతతో మెలగాలి పట్టి పరిస్థితిలో నూ మతసామరస్యాన్ని పాటించాలి.

తూర్పు బెంగాల్‌లో సాధారణ పరిస్థితినెలకొల్పాలని పాక్‌పై ఒత్తిడి తెచ్చేందుకు

(మిగతా 2 వ పేజీలో)

భారత్ నిర్ణయం స్వతంత్రంగా ఉంటుంది — ప్రధాని

హార్దిబరి (కూచ్‌బిహార్), మే 16

అచ్యుతమీనన్‌కు అనారోగ్యం

కొచ్చిన్, మే 16

ఇక్కడి మకాంలో ఉన్న కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ అనారోగ్యం వల్ల తన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకున్నారు.

ఆయనకు హఠాత్తుగా జబ్బు చేసిందని పత్రికా సెక్రటరీ చెప్పారు. అయితే శ్రీ మీనన్‌కు సుస్తీ వివరాలు తెలియరాలేదు.

వారంరోజుల్లో క్రొత్త ప్రణాళిక సంఘం ఏర్పాటు

కోయంబత్తూర్ మే 16

వారంరోజులలోగా క్రొత్త ప్రణాళిక సంఘ సభ్యుల పేర్లు ప్రకటించబడతాయని కేంద్రమంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

ప్రణాళిక సంఘంలో 5 గురు సభ్యులుం టారనీ అయితే అంగాలతో సంబంధంగల వ్యక్తులే నియమించబడతారనీ ఆయన అన్నారు.

స్లావాక్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ముగింపు

ప్రాగ్, మే 16

మూడు రోజులపాటు జరిగిన స్లొవాక్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిన్న ఇక్కడ ముగిసింది.

విద్యార్థి రాజకీయపాఠశాల స్థలం మార్పు

హైద్రాబాద్‌లో నిర్వహణ

హైద్రాబాద్, మే 16

మే 27 వ తేదీనుండి జూన్ 5 వరకు జరగనున్న విద్యార్థి రాజకీయ పాఠశాల స్థలం మార్చబడింది.

లోగడ ప్రకటించినట్లు భీమవరంలో గాక, అదే తేదీనుండి హైద్రాబాద్‌లో జరుగును.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తిమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ ఒక ప్రకటనలో యీ విషయాన్ని తెలియజేశారు.

పాఠశాలకు హాజరయే విద్యార్థులంతా మే 27 వ తేదీ ఉదయానికి హైద్రాబాద్ చేరుకోవాలని కోరుతున్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడలో మే 16వ తేదీన అత్యధిక ఉష్ణోగ్రత 98 ఫారన్‌హీట్ డిగ్రీలు.

నర్సరావుపేట

72 మంది పబ్లిక్ హెల్త్ కార్మికుల అరెస్టు: లాఠీచార్జి

నర్సరావుపేట, మే 16

గుంటూరుజిల్లా నరసరావుపేటలో నేడు 72 మంది పబ్లిక్ హెల్త్ కార్మికులను పోలీసులు అరెస్టుచేశారు. ఇందులో 30 మంది స్త్రీలుకూడ వున్నారు.

గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంకటరెడ్డి, మరొక కాంగ్రెసు నాయకులు శ్రీ కె. సూర్యనారాయణ నాయుడ్వాన కొంతమంది కిరాయి మనుషులతో సమ్మె విచ్ఛిన్నం చేయించే ప్రయత్నంలో దాగంగా వీధులు వూడ్చించే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఇందుకు పబ్లిక్ హెల్త్‌కార్మికులు నిరసనను తెలియజేయగా 72 మంది కార్మికులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు లాఠీచార్జీ చేయగా నలుగురు గాయపడ్డారు.

అరెస్టుచేసినవారిని రిమాండ్‌లో ఉంచారు.

వర్క్‌షాపు వర్కర్సు యూనియన్ సంఘీభావం

పబ్లిక్ హెల్త్ కార్మికులకు సహాయంగా వర్క్‌షాపు వర్కర్సు యూనియన్ మూడు రిక్షాల విద్యుత్తును నిరాకరించింది.

సమ్మెచేస్తున్న ఉద్యోగులకు పట్టణంలో దు. 600 లు విరాళాలు వసూలు అయ్యాయి

మౌన ప్రదర్శన

తిరుపతిలో కార్మికులపై జరిపిన కాల్పులకు నిరసనగానూ, మృతిచెందిన వారికి సంతాప సూచకంగానూ 2 వేల మందికి పైగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనంగా ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన అనంతరం జరిగిన సభలో శ్రీ యు. లు మొహిద్దీన్ (సిండికేట్), కొత్తూరి వెంకటేశ్వర్లు (స్వతంత్ర), రవీంద్రనాథ్ (జనసంఘ్), వోవూరి బ్రహ్మానందం (కమ్యూనిస్టు), పైదా (మార్క్సిస్టు), ప్రసాదరావు (ఎస్. జి. ఓ నాయకులు), కాజీ (లీగ్ నాయకులు) ప్రసంగిస్తూ పోలీసు కాల్పులను నిరసించారు.

పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని సభ డిమాండ్ చేసింది.

త్వరలోనే పట్టణ ఆస్తులపై పరిమితి

శ్రీ బహుగుణ వివరణ

లూథియానా, మే 16

పట్టణ ఆస్తులపైన త్వరలోనే పరిమితి విధించబడుతుందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ హెచ్. వి. బహుగుణ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ప్రస్తుతం ముందున్న సమస్య అల్లా పరిమితిని రాష్ట్ర ప్రభుత్వాలు విధించాలా లేదా కేంద్ర ప్రభుత్వం విధించాలా, అనేది అని ఆయన చెప్పారు.

పేదలకు అస్థిహక్కును కల్పించాలంటే రాజ్యాంగం నుంచి అస్థి హక్కును మార్చివేయాలని ఆయన అన్నారు.

ఆర్థిక సమానతను సాధించాలంటే ఆస్తి హక్కు విషయంలో రాజ్యాంగ సవరణ తీసుకరావాలి. అమెరికాతో సహా మరే దేశంలో కూడ ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాదని ఆయన తెలిపారు.



సిండికేట్ అధ్యక్షునిగా సాదిక్ అలీ నియామకం

చీలిక నివారణకు తాత్కాలిక ఏర్పాటు

ముస్తీనగర్, మే 16

సిండికేట్ నూతన అధ్యక్షుడిగా శ్రీ సాదిక్ అలీ నేడు ఎన్నికయ్యారు.

నూతన అధ్యక్షుడి ఎన్నికపై నిరసనట్లు ఎట్టిన సిండికేట్ నాయకత్వం ప్రధాన కార్యదర్శి పదవిని నిర్వహిస్తున్న శ్రీ సాదిక్ అలీని నూతన అధ్యక్షుడిగా అంగీకరించింది.

అధ్యక్ష పదవి విరమణ చేస్తున్న శ్రీ నిజలింగప్ప శ్రీ సాదిక్ అలీ పేరును ప్రతిపాదించారు

పార్టీలో చీలికలను నివారించే నిమిత్తమై చిట్టచివర క్షణంలో శ్రీ సాదిక్ అలీని ఎన్నుకొనటం జరిగింది.

రాజీమార్గంగా శ్రీ సాదిక్ అలీని ఎన్నుకొన్నప్పటికీ యిది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. అధ్యక్ష పదవిని స్వీకరించగానే శ్రీ సాదిక్ అలీ యీ విషయాన్ని ప్రతినిధులకు వెల్లడించారు.

నూతన అధ్యక్షుని రెండు మూడు నెలలలో పార్టీ నిబంధనల ప్రకారం తిరిగి ఎన్నుకోవాలని శ్రీ సాదిక్ అలీ ప్రతినిధులకు చెప్పారు.

కార్యవర్గం ఇచ్చిన అధికారాలలో శ్రీ నిజలింగప్ప శ్రీ సాదిక్ అలీని తమ వారసుడిగా నామినేట్ చేశారు.

శ్రీ సాదిక్ అలీ పేరును శ్రీ సి. బి. గుప్తా ప్రతిపాదించారు. శ్రీ నీలం సంజీవరెడ్డి బలపరిచారు.

ఈ రోజు ఉదయం 9 గంటలకు శ్రీ నిజలింగప్ప తనవిర్ణయాన్ని ప్రకటించవలసివుంది. అయితే తర్వాతకై మరో 1½ గంటల సమయాన్ని తీసుకొన్నారు. శ్రీ నిజలింగప్ప తన నిర్ణయాన్ని ప్రకటించేముందు డాక్టర్ రామ సుబ్బా సింగ్‌ను వేదికపైకి పిలిపించారు. ఆ తర్వాత శ్రీ సి. బి. గుప్తా, శ్రీ సాదిక్ అలీ పేరును ప్రతిపాదించారు. ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ మురార్జీ దేశాయ్, డాక్టర్ రామ్ సుబ్బాసింగ్‌ల వర్గాలకు రాజీ మార్గంగా శ్రీ సాదిక్ అలీని ఎన్నుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ అభ్యర్థిత్వాన్ని శ్రీ దేశాయ్ బలపరుస్తుండగా, శ్రీ సింగ్ స్వయంగా పోటీ చేశారు

శ్రీ సాదిక్ అలీ పేరు ప్రథమంలో విన్పించినప్పటికీ రాత్రి దాకా ప్రొద్దుపోయిన తర్వాతే వెలుగులోకి వచ్చింది. శ్రీ దేశాయ్,

(మిగతా 5 వ పేజీలో)

తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మిక సమ్మెకొనసాగింపు

కర్నూలు, మే 16

కర్నూలులో తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మికుల సమ్మె 41 రోజులుగా కొనసాగుతున్నది.

లేబరు కమీషనర్ సమక్షంలో వర్కర్సు యూనియన్ మే నేజిమెంటు మధ్య సంప్రదింపులు వైఫల్యం చెందాయి.

ఈనెల 17 వ తేదీనుంచి దళాలవారీ నిరాహారదీక్షను కొనసాగించడంద్వారా పోరాటాన్ని ఉధృతం చేయాలని యూనియన్ నిర్ణయించింది.

కేరళలో జీడిపప్పు సంక్షోభం పరిష్కారం

కొచ్చిన్, మే 16

కేరళ జీడిపప్పు ఎగుమతి పరిశ్రమలో దీర్ఘకాలంగా నెలకొనివున్న సంక్షోభం రెంటిలో పరిష్కారమవుతుంది.

దీర్ఘకాలంగా మూతబడి ఉన్న 200 జీడిపప్పు ఫ్యాక్టరీలను రేపు పునః ప్రారంభించనున్నారు. ఈ ఫ్యాక్టరీలలో 1.25 లక్షల మంది కార్మికులున్నారు

కేంద్ర విదేశీ వాణిజ్య ఉపమంత్రి శ్రీ వి. సి. జార్జి ఎర్నాకులం చేసిన సమావేశంలో ఈ మేరకు పారిశ్రామికవేత్తలు ఒక ఒప్పందానికి వచ్చారు.

ప్రకటనలో రూ ఒప్పందం చాల హర్షదాయకమైనదని, ఫ్యాక్టరీలను తెరవడానికి పారిశ్రామికవేత్తలు దేశభక్తిగా అంగీకరించారని శ్రీ జార్జి పత్రికా విలేకరులతో అన్నారు.

ఇది తనకు చాల సంతోషదాయకంగా ఉన్నదని ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ యన్. శ్రీకంఠన్‌నాయర్ వ్యాఖ్యానించారు

దక్షిణభారత్ జీడిపప్పు ఉత్పత్తిదార్ల అధ్యక్షులు శ్రీ జార్జ్‌నపిళ్ళై కూడ తన హర్షాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ బలరాం ప్రకటన

తమ ఫ్యాక్టరీలను తెరవడానికి జీడిపప్పు పారిశ్రామిక వేత్తలు నిర్ణయించారన్న వార్త సంతోషకరంగా ఉన్నదని కేరళ రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ యన్. ఇ. బలరాం నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకులనుంచి అడ్వాన్సులను యివ్వడం లాంటి సదుపాయాలను ప్రభుత్వం కలుగజేస్తుందని చెప్పారు.

జీడిపప్పు పరిశ్రమ సంక్షోభం పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకుంటానని కేంద్రం ప్రకటించిన అనంతరం ఫ్యాక్టరీల యజమానులు

(మిగతా 2 వ పేజీలో)



బంగ్లాదేశ్ సహాయనిధికి చలనచిత్రోత్సవం
విజయవాడ—శ్రీనివాస మహల్‌లో
నేడు 17-5-71 సోమవారం 3 ఆటలు
విశ్వశాంతివారి
కంచుకోట
నిర్మాత శ్రీ యన్. టి. రామారావు, దేవిక, సావిత్రి
★ ★ ★
రేపు 18-5-71 మంగళవారం 3 ఆటలు
రవీంద్ర ఆర్టు పిక్చర్స్
ధర్మదాత
నిర్మాత శ్రీ ఎ. నాగేశ్వరరావు, కాంచన
గమనిక: ప్రతి ఆటకు ఒక గంటముందు రిజర్వుడ్ క్లాసుకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
వేలాదిగా ప్రదర్శనలకు హాజరై బంగ్లాదేశ్ సహాయ నిధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.
"విశాలాంధ్ర" విజయవాడ

ఫాయిల్ సంరక్షణ
అదనపు క్రొత్తదనానికి!



అల్యూమినియం ఫాయిల్ తో లోపల చుట్టబడిన తాజ్‌మహల్ సిగరెట్లు అదనపు క్రొత్తదనం ఇస్తాయి, అదనపు ధర లేకుండానే.
తాజ్ మహల్ సిగరెట్లు
నూటికి నూరు పాళ్లు స్వదేశీ సిగరెట్లు
GT (TM)-953 TEL

కేంద్ర బడ్జెట్‌లో రు. 200 కోట్లు లోటు

త్వరలో ఆర్థికమంత్రిచే పార్లమెంటుకు బడ్జెట్ సమర్పణ

న్యూఢిల్లీ, మే 16

కేంద్ర ప్రభుత్వ తాత్కాలిక బడ్జెట్‌లో సుమారు రు. 240 కోట్లు లోటు ఏర్పడుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి చావన్ భావిస్తున్నారు. అయితే ఆ లోటు రు. 200 కోట్లకు తగ్గవచ్చునని, అదనపు ఖర్చులు సుమారు 300 కోట్లవరకు వుంటాయని స్థూలంగా అంచనా వేస్తున్నారు.

అయితే బడ్జెట్‌లో అంతగా వేసినట్లు రు. 145 కోట్లు కాకుండా, రు. 183 కోట్లకు చిన్న పొదుపు మొత్తాలను హెచ్చించడం ద్వారా లోటు తగ్గేటట్లు చేయవచ్చునని ఆర్థికమంత్రి చావన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

వర్తమాన సంవత్సరంలో ముందుగా ఊహించని విధంగా కేంద్ర ప్రభుత్వం విపరీతంగా అదనపు వ్యయాన్ని భరించవలసి వచ్చినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో పన్నులను రు. 170 కోట్లకు మించనీయ దని తెలుస్తోంది.

వర్తమాన సంవత్సర ప్రణాళిక కు రు. 150 కోట్లు అదనంగా పెట్టుబడి పెట్టవలసి వున్నా సుమారు రు. 23 కోట్లు రైల్వేలకు రుణం యివ్వనున్న ఇంగ్లాండ్ నుండి విపరీతంగావచ్చే శరణార్థులకు పెద్దమొత్తాలు కేటాయించవలసి వచ్చినప్పటికీ, ఆర్థిక మంత్రి చావన్ పన్నులను ఎక్కువగా పెంచవలసి భావించవలసివుంటాంది.

నూతన వనరులను వినియోగించు కోవాలంటే అదనంగా పన్నులు విధించడం ఒక్కటే మార్గమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కాని, చావన్‌గాని భావించడం లేదని తెలుస్తోంది. అంతేకాదు. పన్నులను విపరీతంగా విధించడం కాంగ్రెసు ఎన్నికల వాగ్దానాలకు వ్యతిరేకమని కూడా వారు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది. పరోక్ష పన్నులను విపరీతంగా పెంచితే జీవనవ్యయం పెరిగిపోతుందనీ, ప్రత్యక్షపన్నులు విధిస్తే పరిశ్రమల అభివృద్ధి నిలిచిపోయిందని భావిస్తున్నారు.

ప్రణాళికావ్యయం. రైల్వేల ఆర్థిక పరిస్థితులు, బంగ్లాదేశ్ పరిణామాలదృష్ట్యా బడ్జెటులో చెయ్యవలసిన మార్పులనుగురించి చావన్ పరిశీలిస్తున్నారు. ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రైల్వేమంత్రి శ్రీ హనుమంతయ్య, ప్రధాన మంత్రితోను ఆయన తర్చలు జరిపారు.

ఆదాయం పన్ను, ఎక్సైజు సుంకం, కస్టమ్స్ సుంకం ద్వారా సుమారు రు. 40 కోట్ల అదనపు ఆదాయం లభిస్తుందని ఆర్థిక మంత్రి భావిస్తున్నారు. పరిశ్రమలలో ఉత్పత్తి కార్యకలాపాలు పెంపొందించే దృష్ట్యా, ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారు. మే 28 వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్‌లో చావన్ పై వివరాలన్నీ వివరిస్తారు

వనరులు పూడ్చేందుకు పెద్దమొత్తాలు పొదుపుచేసేట్లు చావన్ కొన్నిజర్జతులను ప్రవేశపెట్టారు. తద్వారా పన్నులు పెంచకుండా చూస్తారని తెలుస్తోంది.

అంతేకాక, ఎగుమతులను, సాంఘికరీతి లక్ష్యం 9 శాతానికి హెచ్చించడంద్వారా, విదేశీమారకం వనర్లుకూడా అభివృద్ధి అయ్యేట్లు చూస్తారు. (బి. పి. ఎ)

పాక్ తుపాకీ గుళ్ళకు ముగ్గురు భారతీయుల బలి

అగర్తలా, మే 15

పశ్చిమ పాకిస్తాన్ సైన్యం కాల్పినతుపాకీ గుళ్ళు భారత్ గ్రామాలపై పడగా ముగ్గురు మరణించారు. 22 మంది గాయపడ్డారు.

గాయపడినవారిలో అత్యధికులు శరణార్థులు. మృతిచెందినవారిలో తల్లి, పసిపాప వున్నారు.

అగర్తాలాకు అత్యంతసమీపంగా వున్న భారత్ గ్రామాలపై యీ రోజు ఉదయం కాల్పులు జరిగాయి.

కేంద్ర సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి నందినీ శతపతి యీ విషయాన్ని కలకత్తాలో వెల్లడించారు.

త్రిపురలోని శరణార్థుల శిబిరాలను రెండు రోజులపాటు పర్యటించి ఆమె నేడు కలకత్తా వచ్చారు.

పాకిస్తాన్ సైన్యం ఎడతెరపి లేకుండా గత రాత్రి 11 గంటలనుండి యీరోజు ఉదయం 8 గంటలవరకు బాంబులు వేయటంతోబాటు తుపాకీగుళ్ళ వర్షాన్ని కురిపించిందన్నారు.

పాక్‌తుపాకీగుళ్ళు అగర్తాలాకు సమీపంగా వున్న గయారియా గ్రామంపై పడ్డాయి.

విప్లవమోదులు సాగిస్తున్న విముక్తిపోరాటంలో ఎలాంటి వెనుకంజ కన్పించటం లేదని పాకిస్తాన్‌సైన్యం, విప్లవమోదుల మధ్య జరుగుతున్న పోరాటానికి చెందిన వార్తలు తెల్పుతున్నాయని శ్రీమతి శతపతి అన్నారు.

పశ్చిమ బెంగాల్ నరిహద్దులకు ప్రతిరోజు బాంబులశబ్దం, తుపాకీగుళ్ళ శబ్దం వినవస్తున్నాయన్నారు.

శరణార్థులలో అత్యధికులు శరీరపు వెనుక వైపున గాయాలు వున్నాయన్నారు. తమ అత్యాచారాలకు భయపడి పారిపోతున్న ప్రజలపై పాక్ సైనికులు కాల్పులు జరిపారని యిని స్పష్టంగా తెలుపుతున్నదని కేంద్ర మంత్రి అన్నారు.

కాంబోడియాలో విముక్తి సేనల దాడులు

నాంపెన్, మే 15

కాంబోడియా రాజధాని నాంపెన్ చుట్టు ప్రక్కలగల ప్రభుత్వ స్థావరాలపై విముక్తి దళాలు నేడు భారీ దాడులు చేశాయి.

రాజధానికి ఉత్తరంగావున్న పట్టణంపై విముక్తి దళాలు మరపిరంగులతో దాడి చేశాయి.

మెకాంగ్ డెల్టాలో డామ్ నిర్మిస్తున్న ప్రాంతం ప్రెస్‌ధ్నాల్ వద్ద కూడా విముక్తి సేనలు దాడి చేశాయి.

కిరివాంగ్‌వద్ద ఈ వారంలో మూడవసారి దాడి చేశాయి.

యూరప్‌లో అమెరికా సైన్యం తగింపుకు నిక్సన్ విముఖత

కీవిస్కానె (ఫ్లోరిడా), మే 15

యూరప్ నుండి అమెరికా సైన్యాలను ఉపసంహరించి నాటో రక్షణను తగ్గించటం చారిత్రక పొరపాటు కాగలదని అమెరికా అధ్యక్షులు రిచర్డ్‌నిక్సన్ నేడిక్కడ అన్నారు.

యూరప్‌లోవున్న అమెరికా సైనికులు 30 వేల మందిని సగానికి తగ్గించాలని డెమోక్రటిక్ సెనెటర్ చేసిన సూచనను నిక్సన్ తిరస్కరించాడు.

నాటోకూటమిలో బలమైన దేశంగా అమెరికా నాయకత్వం వహించవలసిన బాధ్యత వున్నదన్నారు.

భవనం కూలి 13 మంది మృతి

బాయన్స్ (ఫ్రాన్స్), మే 16

ఇక్కడ ఒక ఇంటిలో వివాహం జరుగుతుండగా ఒక అంతస్తు కూలిపోవడంతో 13 మంది మరణించారు.

ప్రమాదం నుంచి పెండ్లికుమారుడు, పెండ్లి కూతురు తప్పించుకున్నారు.

సోవియట్ సహకారంతో సమిష్టి వ్యవసాయక్షేత్రం

— కేరళలో

తిరువనంతపురం, మే 14

సోవియట్ యూనియన్ సహకారంతో కేరళలో ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కేరళ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. కె. బాలకృష్ణన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు.

సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పే స్థలాన్ని ఎన్నికచేసేందుకు, యీ పథకంపై ఒక వివేచికను తయారు చేసేందుకు ఇద్దరు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

విదేశాలలో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

బీహారు ప్రభుత్వ నిర్ణయం

పాట్నా, మే 15

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బీహారు ప్రభుత్వం, విదేశాలలో చదివే హరిజనులకు, ఆదివాసులకు, వెనుకబడిన తరగతులవారికి విద్యార్థినులకు స్కాలర్‌షిప్పు లివ్వాలని నిర్ణయించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కర్పూరి ఠాకూర్ నేడిక్కడ చెప్పారు.

పట్టణ సమితి కార్యాలయం మార్పు

విజయవాడ, మే 16

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి, కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయాల్ని ప్రస్తుతం వున్న భవనంలో నుండి సీతారాంపురంలోకి తాత్కాలికంగా మార్చటం జరిగింది. సీతారాంపురంలో ఇటీవల ఎన్నికల కార్యాలయంగా వినియోగించిన భవనంలోకి ఈ కార్యాలయాన్ని మార్చారు.

ఎంతకాలమీ నాటకం



సోమలిజానికి భారతదేశం సిద్ధంగా లేదని జగ్‌జీవన్‌రామ్ ప్రకటన ... వార్త

—By Agreement with Sankar's Weekly

ప్రధాని ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

భారత్ అంతర్జాతీయంగాకృషి జరుపుతున్నది. భారత్ యత్నాలు ఫలిస్తాయని నేను ఆశిస్తున్నాను అని శ్రీమతి గాంధీ అన్నారు.

కాందిశీకులు భారత్‌లో తాత్కాలికంగానే ఉంటారని ఆమె చెప్పారు. భారత్‌లో ఇందువుల, మిత్రుల గృహాల్లో ఉంటున్న కాందిశీకులకు రేషన్‌కార్డులు ఇవ్వకుండా జాగ్రత్త పడతామని ఆమె తెలిపారు. వారు భారత్‌లో తాత్కాలికంగానే ఉండేందుకు ఈ చర్య తీసికొంటున్నామని ప్రధాని వివరించారు.

డమ్‌డమ్ ఘటనపై విచారణ: యస్. యు సి. ఆశ్చర్యం

కలకత్తా, మే 16

డమ్‌డమ్‌జైల్లో పోలీసుకాల్పుల్లో 16 మంది ఖైదీలు మరణించిన విషయమై మామూలు తరహా విచారణ జరపాలని ప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల యూనిటీ సెంటర్ ఆశ్చర్యం ప్రకటించింది. సమస్యను కప్పిపుచ్చడానికే ఈ విచారణ చేస్తున్నారని ఆ పార్టీ కార్యదర్శి శ్రీ హరే ముఖర్జీ అన్నారు.

గ్రామాధికారుల సహాయ నిరాకరణ ఉద్యమం

జూన్ 6వ తేదీనుంచి

తెనాలి, మే 15

జూన్ 1వ తేదీలోపల తమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదింపకపోతే, జూన్ 6 వ తేదీనుంచి రాష్ట్రవ్యాపిత సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించాలని గ్రామాధికారుల అసోషియేషన్ నిర్ణయించింది.

తమ డిమాండ్ల సాధనకు ప్రభుత్వంతో చర్చించే అధికారంపై అసోషియేషన్ కార్యవర్గానికి అధికారమిచ్చింది.

సోషలిస్టు ప్రజాస్వామ్యం స్థాపన

సింహళ ప్రభుత్వ హామీ

కొలంబో, మే 15

సోషలిస్టు ప్రజాస్వామ్య స్థాపనకు సింహళ ప్రభుత్వం కట్టుబడి వుంటుందని రాజ్యాంగ వ్యవహారాల మంత్రి కొల్విన్ సిహ్వో నేడు రాజ్యాంగ నిర్ణాయకసభలో ప్రకటించాడు.

ప్రజువేటు ఆస్తులకు రక్షణ కల్పించటం ప్రభుత్వ విధానంగా వుండాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు ప్రతిపాదించిన సవరణను అంతకు ముందు సభ తిరస్కరించింది.

బౌద్ధ మతానికి తగు స్థానం

సింహళంలో అత్యధిక ప్రజలకు చెందిన బౌద్ధమతానికి తగు స్థానాన్ని కల్పించే తీర్మానాన్ని ఆమోదించాడు.

ప్రభుత్వం బౌద్ధమతానికి రక్షణ కల్పిస్తుందని తీర్మానంలో పేర్కొన్నారు.

తనకు నచ్చిన మతాన్ని స్వీకరించేహక్కు కొనసాగుతుంది.

బాలల సంక్షేమానికి ప్రాముఖ్యత

శ్రీ సుబ్రహ్మణ్యం హామీ

కోయంబత్తూర్, మే 16

జాతీయ ప్రణాళికలలో బాలల సంక్షేమానికి ప్రాముఖ్యత ఇవ్వబడుతుందని కేంద్ర ప్రణాళికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు హామీ ఇచ్చారు.

స్థానిక అవినాశిలింగం వైస్ కాలేజీలో బాలల అభివృద్ధి పథకానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

గర్భిణీస్త్రీలకు, ఎనిమిదేళ్ళ వయస్సుగల బాలలకు పుష్టికరమైన ఆహారం ఇచ్చే పథకాన్ని రూపొందిస్తున్నామని ఆయన తెలియచేశారు. దేశంలో 50 శాతం బాలలకు పౌష్టికాహారం లభ్యం కావటంలేదని ఆయనన్నారు.

బాలల సంక్షేమానికి ప్రధాని శ్రీమతి గాంధీ రు. 4 కోట్ల రూపాయలు కేటాయించారని. ఇంకా కేటాయించబడుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

60 లక్షలకు చేరనున్న శరణార్థుల సంఖ్య

కేంద్ర అధికారుల అంచనా

కలకత్తా, మే 15

బంగ్లాదేశ్ నుండి వస్తున్న శరణార్థుల సంఖ్య కొద్ది వారాలలో 60 లక్షలకు చేరగలదని అధికారులు అంచనా వేస్తున్నారు.

శరణార్థుల సంఖ్య 30 లక్షలకు చేరగలదని కేంద్ర శరణార్థుల మంత్రిత్వశాఖ ప్రథమంలో అంచనా వేసింది. అయితే పెద్ద ప్రవాహంలా వస్తున్న శరణార్థులు కేంద్ర అధికారుల అంచనాలను తలక్రిందులు చేశారు

శరణార్థులు ప్రతి దినం మామూలుగా వస్తున్న వారికి అదనంగా వేయి మంది చొప్పున వస్తున్నారు. దీనితో శరణార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నది.

మే 4వ తేదీకి త్రిపుర, అస్సామ్, పశ్చిమబెంగాల్, అస్సాం, మేఘాలయలకు 16 లక్షలమంది శరణార్థులు చేరారు. ప్రస్తుతం యీ నాలుగు రాష్ట్రాలలో అధికారుల లెక్కల ప్రకారమే 28 లక్షల మంది శరణార్థులు వున్నారు.

పదిరోజులలో లక్షమంది శరణార్థుల పెరగటంలో సహాయ కార్యక్రమాల నత్తనడకలు తలక్రిందులయ్యాయి.

ప్రతి దినం రు. 16 లక్షల వ్యయం

సగం మంది శరణార్థులను 327 కేంద్రాలలో అధికారులు వుంచారు. వీరి రేషన్‌కు ప్రభుత్వం ప్రతి దినం రు. 16 లక్షలను అర్పుపెడుతున్నది

శరణార్థులలో మిగతా సగం తమ బంధువులు, స్నేహితుల యింట వుంటున్నారు. వీరు గూడా రేషను తీసుకుంటున్నారు. శరణార్థులకు ఆహార పదార్థాలను అందించే విషయమై ప్రభుత్వం యింతవరకు ఎలాంటి విధానాన్ని నిర్ణయించలేదు.

హోంగార్డుల వినియోగం

శరణార్థుల శిబిరాలలో సౌకర్యాలను కల్పించేందుకై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హోంగార్డులను పూర్తిగా వినియోగిస్తున్నది.

శరణార్థులు ప్రాథమిక పాఠశాలలలో నివాసం ఏర్పరచుకొనటంతో పాఠశాలలు పని చేయటంలేదు. ఉపాధ్యాయులు పని లేకుండా వున్నారు. వీరినిగూడ శరణార్థుల శిబిరాలలో సహాయ కార్యక్రమాలు నిర్వహించేందుకై వినియోగించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భావిస్తున్నది.

కేంద్రం ఒక్కటే పరిష్కరించలేదు

శరణార్థుల సమస్యను కేంద్ర ప్రభుత్వం ఒక్కటే పరిష్కరించలేదని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ధర్మం నిర్వర్తించాలని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు మద్రాసులో చెప్పారు

200 మంది పాక్ సైనికుల హతం

అగర్తాల, మే 16

అగ్నేయ రంగంలో కొమిల్లా చిట్టగాంగ్‌లను కలిపే సుభాపూర్ బ్రిడ్జి దగ్గర రెండు రోజులు జరిగిన పోరాటంలో 200 మంది పాక్ సైనికులు చనిపోయారు.

ఈ బ్రిడ్జి సెనె జిల్లాలో వున్నది.

ఈ రోడ్డును ఈ నెల 14 వ తేదీన పాక్ సేనలు స్వాధీనం చేసుకున్నాయి.

రంగపూర్ జిల్లాలోని కురిగరం, సాట్గోలహాట్‌లలో విముక్తియోధులు పాక్ సైనికులపై దాడిచేసి 21 మందిని చంపివేశారు.

రాజ్‌షాహి సెక్టర్‌లో పాక్ సైన్యాలపై ముక్తి ఫౌజ్ గెరిల్లాలు దాడిచేసి తీవ్ర నష్టం కలిగించారు.

తూర్పు బెంగాల్‌లో యాహ్యాఖాన్ పర్యటన

పచ్చే నెలలో

కరాచీ, మే 16

పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ పచ్చే నెలలో తూర్పు బెంగాల్‌లో పర్యటిస్తారని పాకిస్తాన్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు నూరుల్‌అమిన్ తెలియ చేశారు.

అధ్యక్షులు యాహ్యాఖాన్‌తోనావల్పిండిలో చర్చలు జరిపి ఢాకా వచ్చిన అనంతరం నూరుల్‌అమిన్ యీ విషయాన్ని తెలిపారని పాకిస్తాన్ వార్తా సంస్థ అసోసియేషన్ ప్రెస్ తెలిపింది.

నాధ్యమయినంత త్వరలో తూర్పు బెంగాల్‌లో పర్యటించవలసిందిగా తాను యాహ్యాఖాన్‌ను కోరానని అమిన్ అన్నాడు.

వచ్చే నెలలో పర్యటించేందుకు ప్రయత్నిస్తానని యాహ్యాఖాన్ హామీ యిచ్చారని అమిన్ అన్నాడు.

తూర్పు పాకిస్తాన్ నుండి జాతీయ అసెంబ్లీకి ఎన్నికయిన అవామీలీగేతర యిద్దరు సభ్యులలో నూరుల్ ఒకరు.

బంగ్లాదేశ్ ప్రజల పోరాటం వృథాకాదు

సరిహద్దు పర్యటనలో ప్రధాని అభిభాషణ

అగర్తాల, మే 15

బంగ్లాదేశ్ ప్రజల పోరాటం వృథాకాదు ఈ పోరాటం విజయవంతమై, స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందనే ఆశాభావాన్ని ప్రధాని నేడు ఇక్కడ ప్రకటించారు.

అగర్తాలా సమీపంలో మోహన్‌పూర్‌లో బహిరంగసభలో ప్రసంగిస్తూ అమె పై విధంగా చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు భారత్ హర్షిస్తుందని, ఆ ప్రభుత్వంతో స్నేహ సంబంధాలు పెట్టుకుంటుందని ఆమె చెప్పారు.

భారత్‌లో లాగే తూర్పుపాక్‌లో కూడా ఎన్నికలు జరిగాయి. అయితే దురదృష్ట వశాత్తు ఆ ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనడానికి అనుమతించబడలేదు. వారి ప్రభుత్వం ఏర్పడితేనే అక్కడ నుండి పేదరికం నిర్మూలించవచ్చేది. భారత్‌కు వచ్చిన లక్షలాది శరణార్థులు తమ స్వదేశంలో కాంతి ఏర్పడి వారి స్వంత ప్రభుత్వం ఏర్పడ్డాక త్వరలో తమ దేశాలకు తిరిగి వెళ్ళగలుగుతారనే ఆశాభావాన్ని ఆమె ప్రకటించారు

ప్రజలకు హెచ్చరిక

ఇప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వం కొన్ని ముమ్మర కక్షలు దేశంలో మత ఘర్షణలు రెచ్చగొట్టాలని చూస్తున్నాయని ఈ విషయమై ప్రజలు జాగరూకులై ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

ఇంతకాలం పాక్ అంతరంగిక సమస్యని చెప్పిన విషయం ఇప్పుడు శరణార్థుల రాకవల్ల భారత్‌కు సమస్య అయిందని ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్ ప్రజలు మరికొన్ని త్యాగాలు చేయవలసి వుంటుంది. స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు వటిష్టవంతంగా వుండేందుకు ఐక్యతను సాధించాలి. అప్పుడే యితర దేశాల సహాయం చేసేందుకు ముందుకు రాగలవు అని అన్నారు.

చాలకాలం పరిస్థితి యిదే మాదిరిగా వుంటుందని భావించటం లేదన్నారు.

భారత భూభాగంపై పాకిస్తాన్ సేనలు కాల్పులు జరపటంపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు

పాక్ ప్రభుత్వానికి భారత్ పత్రం

న్యూఢిల్లీ, మే 15

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన 20 లక్షల మంది పాక్ పౌరులకు సహాయ కార్యక్రమాలు చేయవలసిన అదనపు బరువు బాధ్యతలు భారత్‌పై పడినాయని, అందుకు పాక్ ప్రభుత్వం సంతృప్తికరమైన సమాధానం ఇచ్చుకోవలసిందిగా కోరే హక్కు భారత్‌కు ఉన్నదని తెలుపుతూ, ఇన్పుడు పాక్ హైకమిషనర్‌కు నిన్న భారత ప్రభుత్వం ఒక పత్రం అందచేసింది.

కాందిశీకులపై పాక్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీవ్రమైన నిర్లక్ష్యంపట్ల ఆ పత్రం ఆందోళన వెలిబుచ్చింది

ఈ కాందిశీకులను తిరిగి వాళ్ళ స్వగృహాలకు పంపవలసిన సంపూర్ణ బాధ్యత పాక్ ప్రభుత్వానికుందని తెలుపుతూ, మానవ హక్కుల ప్రకటనలోని అంశాలను గూర్చి ఆ పత్రం ప్రస్తావించింది.

కరాచీకి నౌకలు మళ్ళింపు

న్యూఢిల్లీ, మే 15

తూర్పు బెంగాల్‌కు సామానులు మోసుకెళ్ళే నౌకలన్నింటినీ కరాచీరేవుకు మళ్ళించి సరుకులను దించివేస్తున్నారని కరాచీ పత్రిక 'డాన్' ప్రకటించింది.

ఆ కారణంగా సరుకులను దింపడానికి కరాచీ రేవు వద్ద ప్రత్యేక సౌకర్యాలు కలుకి చేయవలసిన అవసరం ఏర్పడిందని కూడా ఆ పత్రిక పేర్కొన్నది.

యువ కమ్యూనిస్టు రాజకీయ పాఠశాల

శ్రీ రాజశేఖర్‌చే ప్రారంభోత్సవం

[మా ప్రత్యేక విలేకరి]

హూసేనగర్ (మంగళాపురం), మే 16

ఇక్కడహూసేనగర్‌లో అత్యంతఉత్సాహపూరిత వాతావరణంలో యువ కమ్యూనిస్టు రాజకీయ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి పాఠశాల కోసం ప్రత్యేకంగా నిర్మించిన మక్దుం మహల్‌లో ప్రారంభోత్సవం గావించారు అంతకుముందు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వై. విజయకుమార్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఆ సందర్భంగా శ్రీ విజయకుమార్ ప్రసంగిస్తూ "మనదేశ ప్రగతికి అడ్డువస్తున్న సామ్రాజ్యవాద శక్తులు, పెట్టుబడిదారీశక్తులు గ్రామ సీమలలోని భూస్వామ్యశక్తులను పారద్రోలి జాతీయప్రజాస్వామ్యవ్యవస్థనునిర్మించి, తద్వారా సోషలిస్టు వ్యవస్థకు పురోగమింపచేసేందుకు ఈ రోజున ప్రతిన బూనాలని ఉద్బోధించారు, ఆయన ఇంకా ఇలా అన్నారు:

"1848 లో మార్క్స్-ఎంగిల్స్ కమ్యూనిస్టువిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండు. మీకు పోయేదేముంది బానిస సంకెళ్ళే- అని నినాదం నిచ్చారు. ఆ నాడు బూర్జువా పాలకులు క్రామికుల రాజ్యం ఏమిటని అవహేళ్యం చేశారు.

రాజ్యమేలటానికి భగవంతుడు బూర్జువా మేధావులను సృష్టించారని వారి అభిప్రాయం. ఆనాటినుండి జరిగిన అనేక పోరాటాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ కాల్పులలో మరణించిన త్యాగశీలుర రక్తంతో ఎర్రబెండా మరింత ఎర్రనై ఉన్నతాకాశ వీధుల్లో ఎగురుతూ, 1917లో లెనిన్ నాయకత్వాన జార్ పాలనను కూలద్రోసి రష్యాలో కార్మికవర్గ పాలన ఏర్పడి ఎర్రబెండా ప్రభుత్వ పతాకంగా మారింది. ఈ కష్టజీవుల ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి 14 దేశాల సైన్యాలు దాడిచేశాయి. ఈదాడిని కష్టజీవులు తిప్పికొట్టి- మానవుడు మానవుణ్ణి దోపిడీ చేయని రాజ్యాన్ని నిలబెట్టుకున్నారు. 1933 లో అనేకదేశాల్లో ఫాసిజం తలెత్తింది. కార్మిక రాజ్యాన్ని నాశనం చేస్తానని కంకణం కట్టుకున్న హిట్లర్. ఇతర పాసిస్టులు సమాజంలో శాశ్వత విప్లవాన్ని పొందుతున్నారు. అంతేగాక 13 దేశాలలో అంటే 100 కోట్ల జనావళి కష్టజీవుల రాజ్యాలు ఏర్పడ్డాయి

ఇప్పుడు ప్రపంచంలో ఏ వర్గానికి చెందిన వారైనా సోషలిజం అనేమాట చెప్పకుండా బ్రతకలేని స్థితి ఏర్పడింది.

మన దేశంలో కూడా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన కష్టజీవుల రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాము.

అందుకు అడ్డుగా నిల్చిన శక్తుల్ని ప్రతిఘటిస్తూ ఈ మార్గంలో మనం కొంత విజయం సాధించాం. ఇంకా సాధించాల్సింది చాలా ఉంది అని శ్రీ విజయకుమార్ చెప్పారు

శ్రీ రాజశేఖర్ ప్రసంగం

రాజకీయ పాఠశాలను శ్రీ రాజశేఖరరెడ్డి మక్దుం మహల్‌లో ప్రారంభోత్సవం జరుపుతూ ఇలా అన్నారు:

"సిద్ధాంత పరిజ్ఞానంలేని ఆవరణ గుడ్డిది. ఆవరణలేని సిద్ధాంత పరిజ్ఞానం గొడ్డుది అని లెనిన్ చెప్పారు. ఈ రెంటికీ అవినాభావం సంబంధం ఉన్నది. ఈ రెంటిని సమ్మేళన చేయగల శాస్త్రం మార్క్సిజం. సిద్ధాంత అవగాహన లేకుండా కమ్యూనిస్టు అవగాహన వస్తుందని అనుకోవడం పొరబాటు. అన్ని ఇతర విజ్ఞానశాస్త్రాల వలే మార్క్సిజాన్ని కూడాలోతుగా అధ్యయనంచెయ్యాలి. సిద్ధాంత పరిజ్ఞానం లేని పోరాటాలు లొపభూయిష్టంగా ఉంటాయి.

కార్మికవర్గ పోరాటాల్ని సరియైన సిద్ధాంత అవగాహనతో జోడిస్తేనే, అవి విప్లవపోరాటాలు అవుతాయి.

మన పార్టీ కార్యకర్తలలో రాజకీయ శిక్షణ తగినంతగా లేదు. మనకు ఎంతో రాజకీయ అనుభవం గల్గిన వృద్ధులు అనేక మంది పార్టీలో ఉన్నప్పటికీ, వయసుమీరిన వారు యువకులంత ఉత్సాహంగా పని చెయ్యలేరు.

అందువల్ల యువతరం నాయకత్వ బాధ్యతలను చేపట్టి, ఈ చరిత్ర కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోవాలి.

మార్క్సిజం మహా సముద్రం. కొద్ది రోజుల్లోనేర్చటం, నేర్చుకోవడం సాధ్యపడేది కాదు. అయితే ఈ పదిరోజుల్లో శిక్షణవల్ల మార్క్సిజంలో ప్రవేశం కలుగుకుంది. పరిజ్ఞానం పొందాలంటే లోతైన అధ్యయనం అవసరం. అందుకు ఎంతో దీక్ష, పట్టుదల వుండాలి అని శ్రీ రాజశేఖర రెడ్డి ఉద్ఘాటించారు.

మంగళాపురం చరిత్ర

1942 లో దివిటాలూరాలో జమీందారీ వ్యతిరేక పోరాటాల్లో సుపరిచితమైన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు గల్గిన మంగళాపురం చరిత్రను గురించి శ్రీ మూలెం వాటి బాలభాస్కరరావు విద్యార్థులకు స్వాగతం చెప్పుతూ వివరించారు.

ప్రిన్సిపాల్ శ్రీ దాసరి నాగభూషణరావు, శ్రీ వంద్ర రామలింగయ్య, శ్రీ అంజనేయ కొత్త, శ్రీ విజయకుమార్‌లు వేదికపై ఆసీనులయ్యారు.

అనంతరం దేవరకొండ బుర్రకథ దళం వారు ఎర్రజెండా విశిష్టతను గూర్చి కమనీయంగా ఆలపించి ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశారు. ఈ రాజకీయ పాఠశాల 10 రోజుల పాటు ఇక్కడ జరుగుతుంది.

జీడి పప్పు పరిశ్రమ

(1 వ పేజీ తరువాయి)

మామలు పై నిర్ణయాన్ని గైకొన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ఆయన అన్నారు,

జీడిపప్పు పరిశ్రమకు సంబంధించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరపడానికి ఢిల్లీ వెళ్ళి ఆయన నేడిక్కడకు తిరిగి వచ్చారు.

పరిశ్రమలోని సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుంది. కేంద్రంనుండి ఒక అధికార బృందం రేపిక్కడకు రానున్నది. పరిశ్రమలో తిరిగి మరొక సంక్షోభం రాబోదనే నమ్మకమేమీ లేదు గనుక గొన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

ఒప్పందం కుదిరిన దృష్ట్యా మూతబడిన ఫ్యాక్టరీలను కేంద్రం స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం లేదని కేంద్ర వాణిజ్యాధికారమంత్రి శ్రీ ఆర్జి అన్నారు.

జీడిపప్పు పరిశ్రమలో సంక్షోభాన్ని తొలగించడానికి అఖిలపక్ష ప్రతినిధివర్గం చేసిన ప్రయత్నాలను ఆయన అభినందించారు.

జీడిపప్పు పరిశ్రమ సంక్షోభాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించినందుకు శ్రీ ఆర్జిని ప్రధాని పెరిఫోనులో అభినందించారు, పారిశ్రామిక వేత్తలకు కూడ అమె తన అభినందనలు తెలియజేశారు.

అంధ్రప్రదేశ్ సమైక్యంగా వుంటుంది

— బ్రహ్మానందరెడ్డి

వరంగల్, మే 1.

ఎవరు ఏమిచేసినప్పటికి అంధ్రప్రదేశ్ సమైక్యంగా వుంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిన్న హైదరాబాద్‌లో అన్నారు.

శ్రీ రెడ్డి ఇక్కడి ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. తెలంగాణాకు ప్రస్తుతమున్నసమస్య వెనుకబాటుతనం తొలగించడమని, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఆ సమస్యకు పరిష్కార మార్గం కాదని ఆయనన్నారు.

త్వరలో దిగుమతి, ఎగుమతి వ్యాపారం జాతీయకరణ

శ్రీ సుబ్రమణ్యం ప్రకటన

కోయంబత్తూరు, మే 16

మున్సిపల్ కార్మికులపై కిరాయి కార్మికుల దాడి

— నిడదవోలులో

నిడదవోలు, మే 16

నిడదవోలులో సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, కిరాయికి వచ్చినవారికి ఈ నెల 13 వ తేదీ కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో సమ్మె చేస్తున్న కార్మికులలో ఇద్దరు అదే వారిలో సహా ఎదిమందికి గట్టిదెబ్బలు తగిలాయి. అందులో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చడం జరిగింది.

కిరాయి కార్మికులంటే డ్రైనేజి బాగు చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్, ఇద్దరు కౌన్సిలర్లు దగ్గర వుండి-తెప్పకొట్టటంతో సంఘటన జరిగిందని. స్థానిక జె. సి. ఇ. కన్వీనర్ తెలియజేస్తున్నారు కిరాయి కార్మికులు పలుగులు, పారలు తదితర సాధనాలతో పారిశుద్ధ్య కార్మికులపైకి దాడి కొట్టారు. అనంతరం పోలీసులను రప్పించి దెబ్బలు తిన్నవారినే అరెస్టు చేయించడం జరిగింది. అంతేగాకుండా వీరు నివసించే పేటకు పోలీసులను పంపి ఇళ్ళలో వున్నవారినందర్నీ పోలీసు స్టేషన్‌కు లీసుకువెళ్ళటం జరిగింది.

రాత్రి 8 గంటలకు 8 మందిని అరెస్టు చేసి మిగతావారిని విడుదల చేశారు. అరెస్టు చేసినవారికి బోజనంపెట్టలేదు మొత్తం కార్మికులను విడుదల చేస్తేగాని వెళ్ళనని మిగతా కార్మికులు పట్టుబట్టారు. ఆ తర్వాత జె. సి. ఇ. కన్వీనర్ కార్మికులను సంతృప్తి పర్చి ఇళ్ళకు పంపారు.

ఈ రెచ్చగొట్టే చర్యలవలన పట్టణంలో ఉద్రిక్త వాతావరణం ఎర్పడింది. దెబ్బలాడుకొన్నవారిని వదిలి దెబ్బలు తిన్నవారిని మున్సిపల్ చైర్మన్ పోలీసులను హత్తిడిచేసి అరెస్టుచేయించారని. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించారని భావించబడుతూవుంది.

రిజర్వుపోలీసులను రప్పించి చైర్మన్ శ్రీరాములు, కౌన్సిలర్ శ్రీ ఇర్ల పాటి వెంకన్న కిరాయి కార్మికులను తీసుకువచ్చి-దగ్గరవుండి పనులు చేయిస్తున్నారు.

దరిశిలో హర్తాళ్

ఒంగోలుజిల్లా దరిశిలో ఈ నెల 12 వ తేదీ ప్రభుత్వోద్యోగులకు సంపూర్ణంగా హర్తాళ్ జరిగింది. వివిధ ప్రాంతాలకు వెళ్ళబస్సులు ఆపివేయబడ్డాయి

గిద్దలూరులో హర్తాళ్

ఒంగోలుజిల్లా గిద్దలూరులో ఈనెల 12న ప్రభుత్వోద్యోగులకు సానుభూతిగా హర్తాళ్ జరిగింది. సినిమాహాళ్ళు రెండూ ప్రదర్శనలు ఆపివేశాయి. సాయంకాలం తాలూకాకేంద్రంలో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఒంగోలుజిల్లా పరిషత్ వైస్-చైర్మన్ శ్రీ యం. బాస్కరరెడ్డి సమ్మె చేస్తున్న ఉద్యోగులను అభినందించారు. శాసనసభ్యుడు శ్రీ యం. పాండురంగారెడ్డికూడా ప్రసంగించారు.

గూడూరులో

నెల్లూరుజిల్లా గూడూరులో ఈనెల 12 వ తేదీ పూర్తి బంద్ జరిగింది. బస్సులు, లారీలు ఎక్కడా కనిపించలేదు. రిక్షాలు ఆగిపోయాయి. పౌర జీవితం స్తంభించి పోయింది.

సాయంత్రం పెద్ద వూరేగింపు చేశారు. అనంతరం బహిరంగసభ జరిగింది.

అత్తిలిలో బంద్

ఈ నెల 12 వ తేదీన ఇద్దుట సంపూర్ణ హర్తాళ్ జరిగింది: తుపాకు మయిల షాపులు కూడా మూసివేశారు, బందాయితీ కార్మికులు కూడా యీ రోజు పని మానివేశారు.

సింగరాయి కొండలో

ఒంగోలుజిల్లా, సింగరాయికొండలో ఈ నెల 12వ తేదీ పూర్తి హర్తాళ్ జరిగింది. అన్ని కొట్లు కట్టివేశారు పురాన కార్మికులు కూడా సమ్మె చేశారు. కందుకూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దాసరి కోటిలింగం తదితరులు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కందుకూరులో బహిరంగసభ

ఈ నెల 12 వ తేదీన హర్తాళ్ సందర్భంగా కందుకూరులో బహిరంగ సభ జరిగింది. హైస్కూలు గ్రౌండులో జరిగిన యీ బహిరంగ సభకు శ్రీ హనుమంతరావు అధ్యక్షత వహించారు. ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపరుస్తూ పలువురు ప్రసంగించారు.

బహిరంగసభకు ముందు వూరేగింపు జరిగింది. ఈ పట్టణంలో పూర్తి హర్తాళ్ ప్రశాంతంగా జరిగింది

అర్టు, క్రాఫ్టు టీచర్స్ కార్యవర్గం ఖండన

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె మోకం గోళంధయలుదిరింది.

బాపట్లలో బంద్ సందర్భంగా నిర్మానుష్యంగావున్న బజార్లు

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని ఇద్దుట సమావేశమైన ప్రదేశ్ అర్టు, క్రాఫ్టు టీచర్లు కార్యవర్గ సమావేశం ఖండించింది. తెలుగు యన్. జి. వో. హోంలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ ఎస్. లోకనాథం అధ్యక్షత వహించారు.

బద్వేలులో బంద్

కడపజిల్లా బద్వేలులో ఈనెల 12 వ తేదీ ప్రశాంతంగా బంద్ జరిగింది. ఇద్దుట నుండి బయలుదేరే బస్సులు అన్నీ నిలిచిపోయాయి. నాయంకాలం స్థానిక జె. సి. ఇ. ఆధ్వర్యాన సభ జరిగింది.

నల్లగొండజిల్లాలో

రాష్ట్ర జె. సి. ఇ. అదేశానుసారం ఈ నెల 8 వ తేదీ జిల్లాలోని ఉద్యోగులందరూ సమ్మె విరమ్కారమును కోరుతూ శోక్యం చేసుకొనుటకు కార్యాలయద్వారా ప్రధాన మంత్రిని కోరారు. జిల్లా మరియు తాలూకా కన్వీనర్లు టెలిగ్రాముద్వారా అభ్యర్థించారు.

హుదలకూరులో బంద్

ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సంపీ భావంగా ఈనెల 12 వ తేదీ హుదలకూరులో ప్రశాంతంగా బంద్ జరిగింది

వనపర్తిలో

మహబూబ్‌నగర్‌జిలా వనపర్తిలో ప్రభుత్వోద్యోగుల సమ్మె ఉధృతంగా సాగుతూ వుంది. చిలాంవారి నిరాహారదీక్షలు సాగిస్తున్నారు.

నర్సీపట్నంలో

విశాఖజిల్లా నర్సీపట్నంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సానుభూతిగా ఈ నెల 12 వతేదీ హర్తాళ్ జరిగింది హర్తాళ్ ప్రశాంతంగా విజయవంతమైంది.

మండపేటలో

తూర్పుగోదావరిజిల్లా మండపేటలో ఈ నెల 12 వ తేదీ ప్రభుత్వోద్యోగులకు సంపీభావంగా హర్తాళ్ జరిగింది. ఈ పట్టణంలో ఈ రోజు సంత వుంది, అయినా అది పూర్తా రద్దయింది వుద్యోగుల సమ్మెను బలపరుస్తూ ఆ రోజు సాయంత్రం పట్టణంలో కార్మికులు, వ్యాపారస్థులు పూర్తిగా పాల్గొనారు.

అనంతరం జరిగిన బహిరంగ సభకు మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ పాలపర్తి పవన సమాన్న అధ్యక్షత వహించారు ప్రభుత్వ మొండివైఖరిని ఖండిస్తూ పలువురు ప్రసంగించారు.

బూరాడ, కోటేశ్వరరావుల ఖండన

హైదరాబాద్, మే 15

ఆంధ్రప్రదేశ్‌లో హర్తాళ్ సందర్భంగా ఈ నెల 12 వ తేదీన తిరుపతిలో పోలీసు కాల్పులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో సమ్మె జేస్తున్న ఉద్యోగులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జిని ఖండిస్తూ రాష్ట్ర మున్సిపల్, స్థానిక సంస్థల ఉద్యోగుల యూనియన్ కన్వీనర్, రాష్ట్ర మున్సిపల్, పంచాయతీ వర్కర్స్ కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీయుతులు బూరాడ సీతారామయ్య, వి. కోటేశ్వరరావు నేడొక ప్రకటన చేశారు.

పెద్దాపురం ఎన్.జి.ఓ. సభలో మార్క్సిస్టుల విచ్ఛిన్నకర పాత్ర

పెద్దాపురం, మే 16

పెద్దాపురంలో యన్. జి. వో. యూనియన్ ఆధ్వర్యాన ఈనెల 12 వ తేదీ బహిరంగసభ జరిగింది ఈ సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ బళ్ల అప్పారావు, మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇనుగంటి నారాయణరావు ప్రసంగించారు. శ్రీ జోసెఫ్ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బళ్ల అప్పారావు ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు బలపరుస్తూ ప్రసంగించారు. మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇనుగంటి నారాయణరావు ప్రసంగిస్తుండగా సభలో నుండి ఎవరో ఏదో ప్రశ్న వేశారు. ఆ ప్రశ్నకు జవాబు చెప్పకుండా. తూర్పు బెంగాల్‌తో ఎశ్చిమ బెంగాల్‌ను పోలుస్తూ యా హ్యా ఖాన్ తో కేంద్ర ప్రభుత్వాన్ని పోల్చారు ప్రసంగింప సాగాడు శ్రీ నారాయణరావు ప్రసంగానికి జవాబు చెప్పుటకు సభాధ్యక్షుడు, శ్రీ బళ్ల అప్పారావుకు అవకాశం ఇస్తుండగా యూనియన్ కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణ (మార్క్సిస్టు) మైక్ వద్దకు వచ్చి సభ ముగించినట్లు చెప్పారు. ఈ విషయమై శ్రీ అప్పారావు అతన్ని మందలించినారు

ఈ విషయమై ఉద్యోగులలో గందర

విజయనగరంలో ఉద్యోగుల ప్రదర్శన

వినుకొండలో విద్యార్థులకు అన్యాయం

వినుకొండ, మే 16

గుంటూరుజిల్లా వినుకొండలో జిల్లాపరిషత్ హైస్కూలు కాలేజిగాయూరింది అయితే ఉపాధ్యాయుల సమ్మె చేస్తున్నారు. (ఎస్సెస్సార్ 6, 8 9 తరగతులకు పరీక్షలు నిర్వహించడం గత నెల 29 వ తేదీ పరిశాలు ప్రకటించడం జరిగింది.

అటు హైస్కూలుకు, ఇటు కాలేజీకి సంబంధం వున్న కొందరు లెక్చరర్లు, కొందరు పి. ఇ. టీ, టీచర్లు దీక్షాంతం వరకు లేకపోవటం. ఇంగ్లీషు, సైన్సు, లెక్కల ఉపాధ్యాయులు లేకపోవటం జరిగింది. ఇందువలన 8 వ తరగతిలో ఎక్కువ మంది తప్పిపోయారు. 175 మందిలో 92 మంది తప్పిపోయారు. పైగా సమ్మెకారణంగా పేపర్లు లెక్చరర్లచేత దిద్దించినందునఎక్కువ మంది తప్పారు.

ఈ తరగతికి, క్వార్టర్లి, అర్ధ సంవత్సర పరీక్ష మార్కులు కలిపే నిబంధన వుంది. ఉపాధ్యాయుల కొరత వలన వాళ్ళాంశాలు పూర్తి కానందున విద్యార్థులు ఎంతో నష్టపోయారు.

విద్యార్థుల నిరాహారదీక్ష

పార్వతీపురం, మే 14

స్థానిక పాటిపుర మెడికల్ కాలేజి ముందు నిరాహారదీక్ష జరుపుతున్న 7 గురు విద్యార్థులలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఈ కాలేజీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ వీరు గత మంగళవారం నుంచి నిరాహారదీక్ష చేస్తున్నారు.

వీరిలో ఇద్దరిని అస్పత్రిలో చేర్చవలసిందిగా వీరిని పరీక్షించిన డాక్టరు చెప్పారు.

నూరుల్ ఇస్లాం సందేశం

చలనచిత్రోత్సవ సందర్భంగా

విజయవాడ మే 16

విశాలాంధ్ర దినపత్రిక బంగాదేశ్ సహాయనిధిని విజయవాడ శ్రీనివాస మహల్‌లో నిర్వహించిన్నున్న దలన చిత్రోత్సవ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావలసినదిగా బంగ్లాదేశ్ స్టూడెంటు యూనియన్ అధ్యక్షులు శ్రీ నూరుల్ ఇస్లామును ఆహ్వానించడం జరిగింది.

శ్రీ నూరుల్ ఇస్లాం ఈ కార్యక్రమానికి హాజరుకానందుకు తన విచారం వ్యక్తపరుస్తూ ఒక వుత్తరం రాశారు.

తాను వెంటనే బంగ్లాదేశ్ వెళ్లిపోవల్సి వచ్చినందున రాలేకపోతున్నానని, ఆ వుత్తరంలో తెలియజేశారు.

అందులో యింకా యిలా వుంది

"మాకు స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం లభించేవరకు పోరాడుతాము. మేము యీ పోరాటంలో తప్పక విజయం సాధిస్తాం; యీ పోరాటంలో భారతీయుల సానుభూతిని మేము ఎన్నటికీ మరచిపోలేము.

విశాలాంధ్ర ప్రారంభించిన యీ కార్యక్రమానికి నా హృదయ పూర్వకమైన అభివందనాలు తెలియచేస్తున్నాను. మరి రెండు వారాలలో ఆంధ్ర పర్యటించేందుకు నేను ప్రయత్నిస్తాను.

బంగ్లాదేశ్‌ను గుర్తించాలని డిమాండ్

మున్నిసగర్, మే 15

బంగ్లాదేశ్ స్వతంత్ర, ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని 'సత్కరం' గుర్తించాలని సిండికేట్ ఎ. ఐ. సి. లో అధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ నభ్రిన బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ పి. సి. చుందర్ నేడు కోరారు.

నటనాలయ నాటక పోటీల ఫలితాలు

అర్గపూర్, మే 14

నటనాలయ నాటక కళాపరిషత్‌వారి తృతీయ నాటక పోటీలు అర్గపూర్ రవీంద్ర ఇన్‌స్టిట్యూట్‌లో ఎప్రిల్ 30, మే 1, 2 తేదీలలో జరుపబడినవి. ఈ పోటీలకు శ్రీ హెచ్. ఎన్. వర్మ (డివిజనల్ సూపరింటెండెంట్) ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ యం. వి రమణారావు, సభికులకు, అతిథులకు కళాకారులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె భాస్కరరావు, ప్రారంభోపన్యాసం చేశారు.

3 వ తేదీ ఉదయం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు నటనాలయ అధ్యక్షులు శ్రీ కె. వి. రమణారావు అధ్యక్షతవహించారు. శ్రీ కె. భాస్కరరావు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ యం. వి. రమణారావు వందన సమర్పణ గావించారు.

ఫలితాలు

ఉత్తమ ప్రదర్శన: మొదటి బహుమతి "కళాదాన.హైదరాబాద్ వారి "గాలివాన", వీరికి నగదు రూ॥1000/- కె జగ్గయ్య రోలింగ్ షీల్డు. శ్రీ అదుర్తి సుబ్బారావుగారి శాశ్వత రజత షీల్డులు బహూకరింపబడినవి

ఉత్తమ ప్రదర్శన ద్వితీయ బహుమతి: ప్రకాశాంధ్ర అర్టు ఖరగ్‌పూర్‌వారి "మరో మొహంజదారో" వీరికి నగదు రు. 300/- ప్రొ ఎయిటర్ జె. సి. ఆర్టు ప్రెస్ ఖరగ్‌పూర్‌వారి రోలింగ్ షీల్డు. శ్రీ రాయ్ చౌదరి, ఖర్గపూర్‌వారి శాశ్వతషీల్డులు బహూకరింపబడినవి.

తృతీయ బహుమతి: విజయభానుకళా సమితి సూర్యాపేటవారి "నాటకం" వీరికి నగదు రూ॥ 110/- శ్రీ ప్రేమ్ సాగర్ - ఖర్గపూర్ వారి శాశ్వతషీల్డు బహూకరింపబడినవి.

ఉత్తమ రచన

"మరో మొహంజదారో" రచయిత శ్రీ ఎస్. ఆర్. నంది-వీరికి శ్రీ ఎస్ ఎ నజీర్ - ఖర్గపూర్‌వారి రోలింగ్ షీల్డు, శ్రీ ఆచార్య ఆత్రేయ శాశ్వత షీల్డు నగదు రూ॥ 110/- బహూకరింపబడినవి.

ఉత్తమ దర్శకుడు

గాలివాన దర్శకుడు శ్రీ భాను ప్రకాష్ వారికి అంజలీదేవి రోలింగ్ షీల్డు శ్రీ వి. మధుసూదనరావు శాశ్వత షీల్డు బహూకరింపబడినవి.

ఉత్తమ రంగాలంకరణ

'కళాదాన' హైదరాబాదు వారి "గాలివాన"వీరికి శ్రీ జి. కామరాజు(పూర్ణాపిక్చర్స్) విజయవాడ వారి శాశ్వత షీల్డు బహూకరింపబడినవి.

ఇవ్వబడ్డాయి.

ఉత్తమ నటుడు

'గాలివాన' లో రామయ్య పాత్రధారి శ్రీ వరప్రసాద్-వీరికి అక్కినేని నాగేశ్వరరావు రోలింగు షీల్డు హరనాథ్ శాశ్వత షీల్డు అందజేయబడ్డాయి

ఉత్తమ నటి

కుమారి కె సుజాతకు (విజయవాడ) ప్రథమ బహుమతి ఇవ్వబడింది. ఈమెకు జమున రోలింగు షీల్డు, వాణిశ్రీ శాశ్వత షీల్డు బహూకరింపబడ్డాయి

ఉత్తమ ద్వితీయ నటి

గాలి వాన నాటకంలో సుందరి పాత్రధారిణి శ్రీమతి మల్లిక (హైదరాబాదు) వీరికి అర్గపూర్‌కు చెందిన పి. యస్. రావు శాశ్వత షీల్డు యివ్వబడింది మరియు శ్రీమతి జానకి సుబ్బారావు రోలింగు షీల్డు యివ్వబడింది.

ఉత్తమ సహాయ నటుడు

"మరో మొహంజదారో"లో వరంచామయ్య పాత్రధారి శ్రీ జె. వి. శ్రీరామమూర్తి. వీరికి యస్. వి. సుబ్బారావు (అర్గపూర్) రోలింగు షీల్డు: శ్రీ వి. నాగయ్య శాశ్వత షీల్డు యివ్వబడింది.

ఉత్తమ ప్రతినాయకుడు

'గాలివాన' లో నిగాభూషణం పాత్రధారి శ్రీ భాస్కరకవి. వీరికి రాజారావు రోలింగ్ షీల్డు, పి. నాగభూషణం శాశ్వత షీల్డు బహూకరింపబడినవి.

ఉత్తమ హాస్యనటుడు

'గాలివాన' లోని 'జగం' పాత్రధారి శ్రీ శ్రీరంగం శ్రీ ధనాచార్య. వీరికి రాజా బాబు రోలింగ్ షీల్డు. శ్రీ కె. అప్పారావు (బెకిరి) అర్గపూర్ వారి శాశ్వతషీల్డు బహూకరింపబడినవి.

ఉత్తమ చిన్నపాత్ర

'పరిష్కారం'లో రఘూదరావు పాత్రధారి శ్రీ ఓ. ఆర్. శర్మ. వీరికి రావ్ బ్రదర్స్ - ఖర్గపూర్ వారి శాశ్వత షీల్డు బహూకరింపబడెను.

ఇవిగాక శ్రీ కె. ఎస్. ప్రకాశ్ (మరో మొహంజదారో), శ్రీ క్రిష్ణమ్మ (గాలివాన), శ్రీ నన్నిదాబు (చీకటి పేడుగులు), శ్రీ కె. మందులు (అరణి), శ్రీ డి. రామకృష్ణ (నాటకం), శ్రీమతి రత్నపాప (పట్టాలు తప్పిన బండి), కుమారి అన్నపూర్ణ (మరో మొహంజదారో), శ్రీ సూర్యారావ్ (చీకటి కోణాలు), శ్రీ అసిఫ్ (సమర్పణ) వీరికి ప్రశంసా పత్రాలు ఇవ్వబడినవి.

రాజమండ్రిలో జూనియర్ కాలేజీ వార్షికోత్సవం

రాజమండ్రి, మే 14

స్థానిక వీరేశలింగం యాస్టిక్ జూనియర్ కాలేజి ప్రథమ వార్షికోత్సవం ఈనెల 9 వ తేదీన కాలేజి ఆవరణలో తూర్పు గోదావరి జిల్లాకలెక్టర్ శ్రీ యల్. మాలకొండయ్య అధ్యక్షతను జరిగింది.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యన్, బసవరాజు స్వాగతంచెప్పి, వార్షిక నివేదికను సమర్పించారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నడిముల్లా వీరేశలింగం కాలేజీకి అర్హుల తరగతులను చేర్చితే ప్రభుత్వ కాలేజీలో సైన్సు విభాగాల అభివృద్ధి చేయవచ్చును అన్నారు.

విద్యార్థులలో స్టూడెంట్సు ఎసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. అనంత రామయ్య ఎదిరిటిక్ ఎసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎల్. సాంబశివరావులు తమ విభాగాల నివేదికలను సమర్పించారు.

తూర్పుగోదావరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జి. రామకృష్ణమూర్తి ఈ సందర్భంగా ప్రసంగించారు

శ్రీ మిడూరి సత్యనారాయణ. బహుమతి ప్రదానంచేశారు.

ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ డి. వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో హిందీ శిక్షణా కేంద్రం స్థాపన

స్థానిక లయన్స్‌క్లబ్‌వారు శ్రీ దుర్గా వెంకటసుబ్బారావు సహకారంతో కంభంవారి సత్రపు వీధిలో స్థాపించిన ఉచిత హిందీ శిక్షణా కేంద్రానికి సినీ హాస్య నటుడు శ్రీ పద్మనాభం, ఉచిత కుట్టు కేంద్రానికి సినీనటి కుమారి గీతాంజలి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవ సభకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కొండపల్లి భాస్కరరావు అధ్యక్షత వహించారు.

సినీ రచయిత శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ యీ సంస్థలు పురోగమించగలవనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

శ్రీ మల్లూరు రామారావువందన సమర్పణ చేశారు. (వి. వి.)

పి. డి. ఆర్డినెన్సు రద్దుకై డిమాండ్

ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్సును వెంటనే రద్దు పరచాలని కోరుతూ స్థానిక జిల్లా లేబరు యూనియన్ తీర్మానించింది. ఈ నెల 11 వ తేదీన శ్రీ మజ్జి అప్పుస్వామి అధ్యక్షతన పై సమావేశం జరిగింది

బ్రిటిష్ కాలంనాటి వైద్యవిధానంమారాలి

డాక్టర్ వీర్రాజు ఉద్ఘాటన

"రష్యా, అమెరికా, ఇంగ్లాండులు వంటి అభివృద్ధిచెందిన దేశాలలో వైద్య విధానం ప్రతి 10 సంవత్సరాల కొకసారి మారుతోంది. మన దేశంలో బ్రిటిష్ కాలం నాటి పాత పద్ధతులే నేటికీ కొనసాగుతున్నాయి. నాలుగు సంవత్సరాలు పైబడి వైద్య విద్య నభ్యసించి, మరికొంతకాలం హౌస్‌సర్జన్ పనిచేసినా, మన దేశంలో వైద్య విద్యార్థికి ఆపరేషన్‌చేసే అవకాశం కలగదు. వైద్య విద్యార్థి సుశిక్షితుడైన వైద్యుడుగా రూపొందడం లేదు. ఇక్కడి వైద్య విధానం మారాలి అంటూ ఇటీవల లైన్సు క్లబ్బులో "పేషెంట్ ఎ డాక్టర్" అన్నఅంశం పై మాట్లాడుతూ సుప్రసిద్ధ హార్ట్ స్పెషలిస్టు డాక్టర్ కూచిపూడి వీర్రాజు అన్నారు.

అప్పర ఆడిటోరియంలో జరిగిన సమావేశానికి లైన్సుక్లబ్ అధ్యక్షులు శ్రీ కొండపల్లి భాస్కరరావు అధ్యక్షత వహించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ బలభద్రసూర్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు. డా. కోడూరి శ్రీ రామమూర్తి వందన సమర్పణ చేశారు. (వి.వి)

వెన్నేటి సుందర రామారావు స్మారకసభ

తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురం గ్రామంలో మే 3 వ తేదీన శ్రీ వీరభద్రరావు అధ్యక్షతన తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు స్వర్గీయ వెన్నేటి సుందరరామారావు స్మార్థ సభ జరిగింది.

తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ స్మర్థీయ సుందరరామారావుకు జోహారు అర్పించారు. ప్రస్తుత రాష్ట్రోద్యోగుల సమ్మె బంగ్లాదేశ్ స్వాతంత్ర పోరాట వివరాలను వివరించారు. ప్రభుత్వోద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకు సాగిస్తున్న సమ్మెకు, బంగ్లాదేశ్ ప్రజల పోరాటానికి సహకారం అందివ్వాలని ఆయన కోరారు.

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల అందోళన

"అసు వారాలలోగా పోస్టు అండ్ టెలిగ్రాఫ్ డైరెక్టర్ జనరల్ అర్హుల మేరకు ఓవర్‌టైమ్ బిల్లులు చెల్లించాలని "1970 మే నెలనుండి పెండింగులో వున్న 60 000 రూపాయల బిలుసు వెంటనే చెల్లించాలని, ప్రతిఆఫీసులోనూ డైరెక్టర్ జనరల్ మంజూరు మేరకు నిబ్బందిని నియమించాలని "కోరుతూ స్థానిక అలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ పనతరగతి ఉద్యోగుల సంఘం రాజమండ్రి బ్రాంచి ఉద్యోగులు ఈ నెల 6, 7, 8 తేదీలలో తమ ఆఫీసువద్ద నినాదాలు చేశారు.

ఇదురోపాలు "ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సమ్మెను బలపరుస్తూనూ, సమ్మెను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలనీ కూడా నినాదాలు చేశారు.

తెగుళ్ళవల్ల వరి పంటకు తీవ్రనష్టం: రాజమండ్రి, రామచంద్రపురం తాలూకాలలో

రాజమండ్రి, మే 16

కొన్ని రకాల తెగుళ్ళవల్ల రాజమండ్రి తాలూకా పల్లపు ప్రాంతంలో నూ, రామచంద్రపురం తాలూకాలోనూ కోయింబత్తూరు, బోధన్ రకాలకు వెదిన వరి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు వార్తలందుతున్నాయి.

పై ప్రాంతాలలో కోయంబత్తూరు, బోధన్ రకాలు 75 శాతం, వంకసన్నం, మనిలా, ఐ ఆర్. 8 లు 25 శాతం దెబ్బతిన్నట్లు తెలిసింది. తక్కిన విరూడా అంతో యింతో దెబ్బతినక పోలేదు గత రుసానుదెబ్బ తడువారి ఈ పంటలనష్టం పైతులు మరింత ఆపేదనకి గురిచేస్తోంది ప్రభుత్వం వెంటనే నష్టగ ఎరిశీలన జరిపి ఇరిగేషన్ నెస్సు రద్దుచేసి, తక్కువ వడ్డీ అప్పులు యిచ్చి ంచాలని రైతాంగం కోరుతున్నారు. (వి. వి.)

రోజూ తిరుపతి-మద్రాసు మధ్య ఎక్స్‌ప్రెస్

దక్షిణ మధ్య రైల్వే ప్రకటన

తిరుపతి, మే 16

మద్రాసు నుంచి తిరుపతికి వారానికి రెండు దఫాలు మాత్రం నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ ఇకముందు ప్రతిదినమూ జూన్1వ తేదీ నుంచి నడుస్తుందని దక్షిణ మధ్య రైల్వే వారు తెలియజేశారు.

సహకార బ్యాంకు ఎన్నికల ఫలితాలు

తిరువతి, మే 15

తిరుపతి టవున్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈఎన్నికలలో కాంగ్రెసు, సిండికేట్‌పార్టీలు పోటీలుచేసుకున్నాయి సిండికేట్‌తరుపున శ్రీ పి మునిరెడ్డి, శ్రీ కృష్ణారావు, శ్రీ కొచ్చి వెంకటేశ్వర్లు, శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం, కాంగ్రెసు తరపున శ్రీ యస్. రామానుజులు, శ్రీ డి. రామిరెడ్డి, యం యస్. వెంకటరెడ్డి, శ్రీ శంకర్‌లాల్, శ్రీ యస్. వి. నారాయణస్వామి ఎన్నికైనారు.

దాదాపు ఒక కోటిరూపాయల వరకు లావా దేవీలు నడిపే యీ బ్యాంకు ఆంధ్రప్రదేశ్‌లో నంకలంగా నడవబడుతున్నబ్యాంకులలో ఒకటని ప్రతీతి.

ఈ బ్యాంకుకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీసిరిగిరి రామానుజులు అధ్యక్షులుగా ఎన్నికయ్యే అవకాశముంది.

మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీవెంకటస్వామి, జనసంఘం అభ్యర్థి శ్రీ సురేశ్‌బాబు ఓడిపోయిన వారిలో వున్నారు.

ఆహార ధాన్యాల రవాణాకు ప్రత్యేక రైళ్ళు

ఆగ్నేయ రైల్వేచే

కలకత్తా మే 16

ఒరిస్సా, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలనుండి పశ్చిమ బెంగాలుకు ఆహార ధాన్యాల సత్వర రవాణాకై ఆగ్నేయ రైల్వే అత్యంత ప్రాధాన్యమిచ్చి తీవ్ర కృషి చేస్తోంది.

రైల్వే వర్గాల వివరాలను బట్టి యీ నెల మొదటి వారంనుండి నగటున రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల ధాన్యాలు బెంగాల్‌కు తరలింపబడుతున్నాయి

ప్రత్యేక రైళ్ళద్వారా ఈధాన్యాలు మాల్దా, న్యూజలపాయిగురి, షాలిమార్, దారిదక్ పాంపులకూ. కోలాఘాట్ స్టేషన్లకు చేరవేయబడుతున్నాయి. మేనెల మొదటి పది రోజుల్లో 16 ప్రత్యేక రైళ్ళు నడుపబడినాయి. వీటిలో మాల్దాకు 7. న్యూజలపాయిగురికి 1, షాలిమార్‌కు 5, దారిదక్ స్టేషనుకుకూడా చేరాయి.

ఈ ప్రత్యేక రైళ్ళ నిర్వహణాతీరుతెన్నులను గంట గంటకు సమీక్షించడానికి ఆగ్నేయ రైల్వే కేంద్ర కార్యాలయమయిన కలకత్తాలోని గార్డెన్ రీచ్‌లో ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పబడి అవిరామ కృషి సలుపుతోంది.

నిడదవోలులో హిందీ పండిట్స్ ట్రైనింగ్ కాలేజీ నిర్మాణం

నిడదవోలు, మే 16

నిడదవోలులో జూనియర్ హిందీపండిట్స్ ట్రైనింగు కాలేజీ ప్రారంభించుటకు శ్రీ గోపరాజు వెంకటాచందం అధ్యక్షతన ఈ నెల 14 వ తేదీ సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంలో క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

డాక్టర్ వి. రాజారావు అధ్యక్షులుగా, శ్రీ ముళ్ళపూడి కృష్ణారావు ఉపాధ్యక్షులుగా, శ్రీ శనివారపు సుబ్రహ్మణ్యం కార్యదర్శిగా, కరస్పాండెంట్, సహాయ కార్యదర్శిగా శ్రీ యస్. వి. హెచ్. సత్యనారాయణశర్మ ఎన్నికైనారు

ఈ కాలేజీ జూన్ 14 వ తేదీ నుండి ప్రారంభించుటకు నిర్ణయం తీసుకున్నారు. దరఖాస్తులను అభ్యర్థులు కరస్పాండెంటు వద్ద నుండి పొందవచ్చును.

రేడియో

మంగళవారం మే 18

శక 1893 ★ వైశాఖ 28

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని-నరసింహావాసు కీర్తనలు కన్నడ భక్తి గేయాలు 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 లయవిన్యాసం; 7.30 వాద్య బృందం; 7.45

విశాలాంధ్ర

1971 మే 17 సోమవారం

పశ్చిమ బెంగాల్ సమస్యలు

ఆరు వారాల క్రితం ఏర్పడిన అజయ్‌ముఖర్జీ మంత్రి వర్గం పశ్చిమ బెంగాల్ శాసనసభ విశ్వాసాన్ని పొందింది. మార్క్సిస్టుపార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం 132-141 ఓట్లతో ఓడిపోయింది.

అజయ్‌ముఖర్జీ నాయకత్వాన ఉన్న ఈ మంత్రివర్గంలో కాంగ్రెసుపార్టీ ప్రధాన భాగస్వామి. ముస్లింలీగ్, పి.యస్.పి. వంటి కొన్ని పార్టీలు కూడా ఉన్నాయి. కమ్యూనిస్టుపార్టీ, ఫార్వర్డు బ్లాక్ వంటి వామపక్ష పార్టీలు మంత్రివర్గంలో చేరలేదు. కార్యక్రమ ప్రాతిపదికపై మంత్రివర్గాన్ని బలపరుస్తున్నాయి.

పశ్చిమబెంగాల్ అనేకచిక్కుసమస్యల నెదుర్కొంటున్నది.

ఎన్నికలకు ముందు, రాష్ట్రపతి పరిపాలన అమలు జరిగిన కాలంలో మార్క్సిస్టుపార్టీ ఇతరపార్టీలపై సాగించిన దౌర్జన్యాలు, హత్యాకాండలతో రాష్ట్ర రాజకీయ పరిస్థితి పూర్తిగా కలుషితమయింది. ఆ వాతావరణాన్నుండి రాష్ట్రాన్ని కాపాడటం ప్రధాన సమస్య ఐంది. ఐనప్పటికీ మార్క్సిస్టేతర వామపక్ష ప్రజాతంత్రపార్టీలు ఒప్పందానికి రావటంలో విఫలమైనాయి. ఫలితంగా మార్క్సిస్టుపార్టీ తన బలానికంటే మంచి స్థానాలను సంపాదించుకున్నది.

కాదిపక్షంలో. అజయ్ ముఖర్జీ మంత్రివర్గానికి ఇంకెంతో మెజారిటీ వచ్చి ఉండేది.

గత ఆరువారాలుగా, అదనపు సమస్యలు పశ్చిమ బెంగాల్‌కు సంక్రమించాయి. బంగ్లాదేశ్ నుండి ప్రాణాలు అర చేతపట్టుకొని భారత్ లోకివచ్చిన 35లక్షలమంది శరణార్థులలోనూ 20లక్షలమంది పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించారు.

రాష్ట్రపతి పాలన కాలంలో. ఆర్డినెన్సుద్వారా కేంద్రం భూసంస్కరణల చట్టాన్ని ప్రకటించింది. కుటుంబ ప్రాతిపదికపై గరిష్ట పరిమితిని నిర్ణయించింది. గరిష్టపరిమితి ఏ పరిస్థితులలోను మాగాణి భూములైతే 12.4 ఎకరాలు మెట్ట భూములైతే 17.3 ॥లకు మించరాదని కూడా నిర్ణయించింది, ఈ చట్టాన్ని సక్రమంగా అమలుజరిపి భూకేంద్రీకరణను తగ్గించి, దున్నేవాడికి భూమిలభించేటట్లు చేయటం ప్రస్తుత మంత్రివర్గ కర్తవ్యమై ఉంది

ఈ కార్యక్రమాలను నిర్వహించటంలో, పశ్చిమబెంగాల్‌కు కేంద్రం పూర్తి సాయం చేయవలసిఉంది ముఖ్యంగా శరణార్థుల పోషణ బాధ్యత యావత్తూ కేంద్రప్రభుత్వమే వహించటం న్యాయం.

పదమూడు అంశాల కార్యక్రమప్రాతిపదికపై కమ్యూనిస్టు పార్టీ, ఫార్వర్డుబ్లాకు పార్టీలు ఈ మంత్రివర్గాన్ని బలపరుస్తున్నాయి. సక్రమ వ్యవసాయ సంస్కరణలు కార్మికవర్గ హక్కుల రక్షణ ఆహారపదార్థాల పంపకం ప్రభుత్వమే నిర్వహించటం, మొదలైన అంశాలు ఈ కార్యక్రమంలో ఉన్నాయి

ఈ ప్రజాతంత్ర సంస్కరణలను చిత్తశుద్ధితో అమలు జరిపి, క్రమబద్ధమైన పరిపాలనను ఏర్పరచి, సమగ్ర భారతదేశంలో భాగంగా పశ్చిమ బెంగాల్‌కు సముచిత స్థానమున్నదనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించటంముఖ్యం. లేనిచో ఆ రాష్ట్రంలో ఇప్పటికే బలీయంగా ఉన్న విచ్ఛిన్నకర ధోరణులు మరింత పెరిగే ప్రమాదమున్నది. ఈ గుర్తింపుతో, కేంద్రమూ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వమూ వ్యవహరిస్తేనే పశ్చిమ బెంగాల్ సమస్యలు పరిష్కారమౌతాయి.

రామరాజులంకలో మే దినోత్సవం

అంతర్వేదిపాలెం, మే 16

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా రామరాజులంకలో మే దినోత్సవం జరపబడింది. 2000 మంది ప్రజలుహాజరయ్యారు. మే దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, మే దినోత్సవం ఈ సంవత్సరం వ్యవసాయ కార్మికులు హెచ్చు కూలీ రేట్లు కొరకు జరిగే దినోత్సవంగా ఎందుకు జరపాలో సభలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దేవదానం వివరించారు.

రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులు హెచ్చు కూలీరేట్లకొరకు వ్యవసాయ సంస్కరణలు కొరకు పోరాటానికి సన్నద్ధం కావాలని చెప్పారు.

అలాగే సెంట్రల్ డెల్టాలో గల 135 సొసైటీలలో నిర్మాణం అయిన వీల్లు లేకుండా కోడరేటివు సొసైటీల మాస్టరు ప్లానులోని సొసైటీ భూములను లేక లంక భూములను 13000 ఎకరాలను మాస్టరు ప్లానులోని సొసైటీ సభ్యులకు పంచి పట్టాలివ్వాలని, తారీయం చేసిన వ్యాపారుల నుండి ఈ సొసైటీలకు బుణాలను మంజూరు చేయాలని, ఇందుకై వచ్చే జూలై మాసం నుండి, తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం పై పోర్కెలు సాధించుటకు పోరాటానికి సన్నద్ధం అవుతుందని ఈపోరాటాన్ని వ్యవసాయ కార్మికులు ఒక పర్చాలని శ్రీ దేవదానం తమ ప్రసంగాన్ని ముగించారు.

తర్వాత తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కమ్ముల రంగరాజు, శ్రీ లోడపాటి నరసింహారావు, సర్పంచ్ శ్రీ బొడ్డపాటి సత్యనారాయణ మాట్లాడారు. పథనంతరం వాడి నాట్యమండలివారిచే "విధిరాత" నాటకం ప్రదర్శింపబడింది.

డమ్‌డమ్ జైలునుండి నక్సలైట్ల పరారీ

పోలీసుల గాలింపు

కలకత్తా, మే 15

డమ్‌డమ్ సెంట్రల్ జైలునుండి తప్పించుకుని పోయిన 45 మంది నక్సలైట్ ఖైదులలో 24 మంది జాడ ఇంకా తెలియ లేదు.

ఖైదీలు జైలునుండి తప్పించుకున్న వెంటనే 13 మందిని ఎట్లుకోపడం జరిగిందని ఖైదీల ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియచేశారు. మరో 8 మందిని తీవ్ర గాలింపు అనంతరం తెల్లవారుఝామున పట్టుకున్నారు.

ఖైదీలు జైలు నుండి తప్పించుకున్న రోజున సంబంధించి తీవ్ర తర్కనలలో 13 మంది ఖైదీలు చనిపోయారు. మరో 100 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 20 మంది ఖైదీలు వార్డన్లు ఉన్నారు.

మంత్రి ప్రకటన

నిన్నరాత్రి జరిగిన ఘర్షణలలో మొత్తం 13 మంది చనిపోయారని కైళ్ళశాఖమంత్రి శ్రీ సోహన్‌లాల్ యాదోజు శాసనసభలో తెలియజేశారు.

సభలో ఒక ప్రకటనచేస్తూ 72 మంది ఖైదీలు గాయపడ్డారని మంత్రి అన్నారు.

ఎన్నెంపిమంది అక్కడికక్కడే చనిపోయారని ఒకరు ఆస్పత్రిలో చనిపోయారని మంత్రి అన్నారు.

శ్రీ లోడపాటి నరసింహారావు, సర్పంచ్ శ్రీ బొడ్డపాటి సత్యనారాయణ మాట్లాడారు. పథనంతరం వాడి నాట్యమండలివారిచే "విధిరాత" నాటకం ప్రదర్శింపబడింది.

పార్టీ పత్రికలు

మన పత్రికల ప్రాముఖ్యత

మన పత్రికల ప్రాముఖ్యత? ఇదేం ప్రశ్న, కమ్యూనిస్టు పార్టీకి పత్రికలు అవసరమనే సంగతి, వాటికి ప్రాముఖ్యత వున్న సంగతి తెలియదా? అని మీరు వెంటనే అనవచ్చు!!

మనము 'విశాలాంధ్ర' దినపత్రిక, వారపత్రిక అను నడుపుతున్నాము. కాని, పరిస్థితి రాజకీయ అవసరాలకు తగినట్లుగా లేదు. దినపత్రిక 25 చేలపరకు పోతున్నాయి. అవీ ముఖ్యమైన పట్టణాలలో ప్రధాన భాగం అమ్ముతున్నారు, ఇక, దినపత్రిక వెళ్ళని వెనుకబడిన ప్రాంతాలకోసమని ప్రత్యేకంగా నడుపుతున్న వార పత్రిక ప్రధాన అమ్మకం - దినపత్రిక కొనే ప్రాంతాలలోనే జరుగుతున్నది. వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామ సీమలకు నామమాత్రంగా వెళ్ళుతున్నాయి. మన పార్టీ సభ్యత్వానికి ప్రజలలో మన కున్న బలానికి, ఉద్యమ అవసరాలకు పత్రికల అమ్మకానికి, ఏమీ సంబంధం లేదు. నామమాత్రంగా మా తమే పత్రికల విషయము మనము కృషి చేస్తున్నామని చెప్పక తప్పదు.

దేశంలో యీరోజున్న యితర పత్రికల సంఖ్య ప్రచారముచూస్తే మనము ఎంత వెనుకబడి వున్నామో అర్థమవుతుంది.

దేశం మొత్తముమీద దినపత్రికలు, వారపత్రికలు యితరంగా వచ్చేవి అన్నీ కలిపి 1970 నాటికి 10281 వున్నాయి. దినపత్రికలు 77,90 000, ప్రతులు వార పత్రికలు 77,33,000 యితర పత్రికలు 1,14,41,000, మొత్తము 2,69,64,000 ప్రతులు అమ్ముడుపోతున్నాయి. తెలుగులో దినపత్రికలు 2,63,000 కాపీలు, వారపత్రికలు 4,09,000 కాపీలు, ఇతరములు 4,63,000 మొత్తము 10,85,000 కాపీలు అమ్ముడు పోతున్నాయి. ఇదికాక ఇంగ్లీషు దిన, వార పత్రికలు రాష్ట్రములో లక్షల ప్రతులు అమ్ముడు పోతున్నాయి. పత్రికలేగాక రేడియోలు, ట్రాన్సిస్టర్లు, టెలివిజన్ల ద్వారా కోట్లు కొలది ప్రజలలో ప్రచారము సాగుతున్న సంగతి మనకు తెలిసినదే.

మన దేశంలోని పత్రికలలో, హెచ్చు భాగం గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో వున్నాయి. (ఏ కొద్ది పత్రికలోతప్ప) ఇవన్నీ కార్మిక వర్గవ్యతిరేక, పీడిత ప్రజల వ్యతిరేక చిత్తవరంగా ప్రజలపై అనుదినము చల్లుతున్నాయి. దోపిడీ వర్గాలను, వారి దోపిడిని, అన్నివిధాల సమర్థిస్తూ ఈ ప్రచారసాధనాలు అనుదినం ప్రజలను మోసం చేస్తున్న సంగతి మనకు తెలిసినదే. ప్రజలు తమ విముక్తి కోసం, దోపిడికి వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటాలకు అడ్డుకట్టలు వేసి, పాతకుళ్ళు కంపుకొడుతున్న దోపిడిసమాజాన్ని కాపాడుతకు కంకణంకట్టుకొని కృషి చేస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో మన పార్టీకి, ప్రజాపుద్యమం ముందుకు పోవటానికి మనకు పత్రిక ఎంత అవసరమో వేరుగా చెప్పవలసిన పనిలేదు.

మనపార్టీ విధానాలను నినాదాలను, పిలుపులను ఎప్పటి కప్పుడు మూలమూలకు వ్యాపించాలంటే పత్రిక లేకుండా ఎలా సాధ్యం?

మన పార్టీ సభ్యులు, వివిధ స్థాయిలలో నాయకత్వము, పార్టీ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని అమలు జరుపుటకు వున్న సాధనము పార్టీ పత్రికయే కదా?

మన పోరాటాలను నడుపుటకు మనకు దేశవ్యాపిత దృక్పథంతో ఎప్పటి కప్పుడు మార్గదర్శకంగా నిలబడేది మన పత్రికే కదా?

మన పార్టీ నాయకత్వాన్ని, సభ్యులను మన ప్రజానీకాన్ని అభివృద్ధి చేయటానికి. ఉత్తేజ పరచటానికి సమీకరించటానికి, పరస్పర సంబంధాలు కలిగి వుండటానికి మన పత్రికలు ఎంతో తప్పని సరికదా?

ఒక గ్రామానికి పత్రిక వస్తున్నప్పుడు ప్రతిదినము లేదా ప్రతివారము ఆ గ్రామంలో పార్టీ సభ్యులు యితరులు పత్రికను చదువుతారు, వారికెన్నో విషయాలు తెలుస్తాయి, మన పార్టీ సాగించే పోరాటాలు సాధించే విజయాలు తెలుసుకుంటారు అదే విధంగా ప్రజా సమస్యలపై ఇతర ప్రాంతాలలో పార్టీ అనుభవాలు తెలుసుకుంటారు, తమ గ్రామములో వారి అనుభవాలు పత్రికద్వారా యితరులకు తెలియజేస్తారు. ఆ గ్రామానికి తాలూకా నాయకులు వెళ్ళినా, వెళ్ళలేకపోయినా, ఆలోపాన్ని పత్రిక పూరిస్తుంది అనలు అనేకమంది సమిష్టి కృషితో తయారైన, పత్రికలో వున్న సంగతులన్నీ ఒక్క కామ్రేడ్ ఎంత గొప్ప వారైనా ఎలా యితరులకు చెప్పగలరు?

కూలిచందు సందర్శనలోగాని. భూపోరాటము జరుగునప్పుడుగాని, కార్మిక సమ్మెల సందర్శనలోగాని, ఎన్నికలలోగాని మన పత్రిక ఉన్నంతలో ఎలా కృషిచేసినది, మనకు ఎలా ఉపయోగపడినదీ మనకు తెలుసు. పత్రిక పోనటువంటి గ్రామాలలో ఇవన్నీ వారికెలా తెలుస్తాయి?

వ్యవసాయ కార్మికులు, కార్మికవర్గము, రైతాంగం విద్యార్థి. యువకులు వారి సమస్యలకై పోరాడటమేగాక వారు రాజకీయంగా చైతన్యవంతులు కావాలంటే పార్టీ పత్రిక చదవకుండా ఎలా అవుతారు?

తాలూకా సమితి సభ్యులలో సగానికి పైగా మన పత్రికలు చదువుటలేదంటే అతిశయోక్తికాదు. జిల్లా సమితి సభ్యులలో సగానికి కొద్ది జాస్తిగా మాత్రమే చదువుతున్నారని చెప్పవచ్చును.

ఇక పార్టీ సభ్యులలో మూడింట రెండువంతులు పార్టీ పత్రికలు చదువుటలేదంటే పరిస్థితి తీవ్రత మనకు అర్థమవుతున్నది

ఇక ప్రజాసంఘాలలోనున్న మన ప్రజలు ఎంత మంది మన పత్రికలు చదువుతున్నారు? ట్రేడ్‌యూనియన్‌లో బాగా కదులుతున్న కార్మికులుగాని వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాలలో ముఖ్యులుగా నున్న వ్యవసాయ కార్మికులు, రైతులుగాని ఎంతమందికి మనపార్టీ పత్రిక అందుతున్నది? ఎంతమంది చదువుతున్నారు? ఎంతమంది మన పార్టీ రాజకీయాలను తెలుసుకుంటున్నారు? వారికి వారి వారి అర్థిక సమస్యలతోపాటు, రాజకీయ చైతన్యాన్ని ఎంతవరకు కలిగిస్తున్నారు? పార్టీ పత్రిక చదవకుండా ఇవన్నీ ఎలా సాధ్యం!!

మన పార్టీ పత్రికల ఎదల మనము ఎందుకు ఇలాంటి నిర్లక్ష్యతను ప్రదర్శిస్తున్నాము?

ప్రజా ఉద్యమాల నిర్మాణంలోను, ప్రజాసంఘాల నిర్మాణంలోను, పార్టీ నిర్మాణంలోను, పార్టీ పత్రిక కున్న కీలక పాత్రను మనము అర్థం చేసుకోకపోవటమే దీనికి ముఖ్యకారణం.

అనేక దేశాలలో పార్టీ పత్రికలను స్థాపించి నడుపుకుంటున్నారు. అయితే, అన్నిటికన్నా ప్రపంచ విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ నడిపిన పత్రికలు, సాధించిన విజయాలు ఒకటి, రెండు మనము యిప్పుడు స్మరించుట మనకెంతో ఉత్తేజాన్ని కలుగజేస్తుంది.

రష్యాలో వేర్వేరు ప్రాంతాలలో నున్న కమ్యూనిస్టు గ్రూపులను సమీకరించి ఒక విప్లవకర పార్టీని నిర్మాణము చేయటానికి మొదటి దర్య పార్టీ పత్రికను స్థాపించబడెను" లెనిన్ చెప్పారు

దీనికై 'ఇస్క్రా' (విస్ఫులింగం) పత్రికను 1900 సంవత్సరములో స్థాపించారు. నిజమైన బోల్షివిక్‌పార్టీ నిర్మాణానికి జరిగిన పోరాటంలో ఈ పత్రిక నిర్ణయాత్మక పాత్రను వహించింది. దేశ వ్యాపితంగా నున్న కమ్యూనిస్టు శక్తులన్నీ ఈ పత్రిక వెనుక సమీకృత మయ్యాయి. నిర్మాణానికి సంబంధించిన ఇస్క్రా పథకము, సిద్ధాంత నిర్మాణ దక్షతను జయప్రదంగా సాధించింది ప్రపంచ శ్రామిక విప్లవోద్యమానికి ఎనలేని ఉపయోగం ఇస్క్రా కలుగజేసింది

లెనిన్ సైబీరియాలో ప్రవాసముంటూనే యిలాంటి పత్రికను స్థాపించే విషయమై నిర్ధారణ కొచ్చారు. అయితే ఇలాంటి పత్రిక రష్యాలో పోలీసు నిర్బంధము వలన ప్రచురించటం సాధ్యం కాలేదు. మొదటి సంచికను 1900 డిసెంబరు 11 న లీప్జిగ్ నుండి ప్రచురించారు. తర్వాత మ్యూనిక్ నుండి లండన్ నుండి అటుపక్క జెనీవా నుండి ఈ పత్రికను ప్రచురించారు. ఎన్ని నిర్బంధాలున్నను, ఈ పత్రికను ఎంత కష్టపడి ఇరవై దేశాల నుండి ప్రచురించారో అర్థమవుతుంది పార్టీ పత్రికను ఎలాంటి ప్రాముఖ్యతను లెనిన్ మహోన్నతుడు యిచ్చారో స్పష్టంగా మనకు తెలుస్తుంది.

అదే విధంగా రష్యాలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి 'ప్రవదా' ఎంతో తోడ్పడినది. ప్రజా సమీకరణలో ఒక ముఖ్యపాత్ర యీ పత్రిక నిర్వహించినది. ప్రవదా చదువుతున్న పాఠకులు, గ్రూపులు క్రమంగా పార్టీ సెల్లులుగా అభివృద్ధి చెందాయి.

ఈ పత్రికను అణచటానికి జారు ప్రభుత్వం క్రూర నిర్బంధాలను అమలు జరిపింది. రెండు సంవత్సరాలలో ఎనిమిదిసార్లు మూసివేశారు. ప్రతిసారి మరొక కొత్తపేరుతో పత్రిక కనపడుతూనే వచ్చింది. ఎన్ని ఇబ్బందులున్నను, రష్యాలో రహస్యంగా నున్న పార్టీని, ఒక మహత్తరమైన ప్రజా రాజకీయ పార్టీగా రూపొందించటానికి ప్రవదా కృషి చేసింది!

రష్యాలో 'పార్టీ పత్రికల' కోసం పార్టీ నాయకత్వము. పార్టీ సభ్యులు చేసినకృషి, విప్లవాన్ని జయప్రదము చేయటమే పార్టీ పత్రికల పాత్ర ఎంత మహత్తరమైనదో మనము గ్రహించాలి

అదే విధంగా మంగోలియన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక చారిత్రాత్మక పాత్ర వహించినది

మంగోలియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'యునెవో' హవానాలో జరిగిన అంతర్జాతీయ పాత్రికేయుల మహాసభలో అంతర్జాతీయ బహుమతిని పొందింది. క్యూబా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సెక్రటేరియట్ సభ్యుడు డాక్టర్ కారలోస్ సభలో మాట్లాడుతూ ఈ పత్రికను గురించి యిలా ప్రశంసించారు! "దేశ దిమ్మరులుగా వెనుకబడిన మంగోలియన్ జాతిని పోషకశక్తిని నిర్మించిన జాతిగా మార్చటానికి, అతి పట్టుదలతో, నైపుణ్యంతో ఈ పత్రిక సాగించిన అనన్య సామాన్యమైన కృషి ఆఫ్రికా, ఆసియా, లాటిన్, అమెరికాల వారికి మార్గాన్ని చూపినదని' ప్రశంసించారు.

ఇవి ఒకటిరెండు ఉదాహరణలు మాత్రమే. ఈ పత్రికల విప్లవపాత్ర అర్థం చేసుకున్నప్పుడు మన పత్రికల యెడల సరైన దృక్పథంతో కృషి చేయగలం.

శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి

పాక్ సేనల పలాయనం

కృష్ణనగర్, మే 15

నిన్న రాత్రి మెహెర్‌పూర్ నుంచి ముజిబ్‌నగర్ దిశగా వెళ్లుతున్న పాక్ సేనలను బంగ్లాదేశ్ విమోచన సైనికులు తీవ్రంగా ప్రతిఘటించి వెనక్కు తరిమారు.

ఆ పోరాటంలో పెక్కుమంది పాక్ సైనికులు మరణించారు.

ముజిబ్‌నగర్ చేరుకోడానికి పాక్ సేనలు ప్రయత్నించడం ఇది మూడవ దఫా.

ఈనెల 14 వ తేదీన పాక్ సేనలు కుష్టియాజిల్లాలోని బోలియా గ్రామంపై దాడి చేసి 7 గురు పౌరులను హత్య చేశారు. తర్వాత మొత్తం గ్రామాన్ని భస్మీపటలం చేశారు.

వరి పంట పండించడానికి ప్రయత్నిస్తున్న రైతులను జనవరి పండించ వలసిందిగా పాక్ సేనలు వత్తిడి చేస్తున్నాయని వార్తలు వచ్చాయి

భారత్ పరిహద్దుల్లో పాక్ కాల్పులు

అగర్తాలా, మే 15

అగార్తాలాకు దగ్గరగా జమీరాపూర్, గజారియా అనే భారత్ సరిహద్దుల్లో ఈరోజు కూడా పాక్ సేనలు మరణహోమంతో కాల్పులు జరిపాయి. కాల్పుల్లో ఇద్దరు బంగ్లాదేశ్ కాందిశీకులు మరణించారు. మరో ముగ్గురు భారతీయులు కూడా తీవ్రంగా గాయపడ్డారు.

అయితే పాక్‌సేనలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు భారతపౌరులు మరణించారని, 21 మంది గాయపడ్డారని అనధికారవర్గాలు తెలుపుతున్నాయి. పాక్ కాల్పుల్లో రెండు ఇళ్ళుకూడా ధ్వంసమైపోయాయి.

రాజస్థాన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

జైపూర్, మే 15

బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హత్యాకాండను ఆపివేయడానికి ప్రపంచ అభిప్రాయాన్ని సమీకరించేందుకు భారత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడిక్కడ తీర్మానం చేసింది.

ఆ మేరకు కాంగ్రెస్ కమిటీ తీర్మానాన్ని ఆమోదించింది.

బి. టి. డి. విజ్ఞప్తి

భారతదేశంలో తలదాచుకుంటున్న 30 లక్షలమంది బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలిందిగా, నేడిక్కడ బి. టి. డి. ప్రధాన కార్యదర్శి బి. టి. డి. ప్రధాన కార్యదర్శి ఇ. టి. నరసింహ ఎజ్ఞప్తి చేశారు.

చేనేత కార్మికులకు కనీస వేతనాల చట్టం ఆవశ్యకత

చీరాల తాలూకా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ డిమాండ్

చీరాల, మే 16

చేనేత కార్మికులకు కనీస వేతన చట్టాన్ని వర్తింపజేయాలనీ, ఫారెస్టు బంజర్లను విడగొట్టి పేదలకు పట్టాలకివ్వాలనీ. చీరాల తాలూకా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

మహాసభలో తాలూకా అన్ని గ్రామాల నుండి సుమారు ఎనిమిది మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈనెల 9 వ తేదీన జరిగిన యీ మహా సభకు అధ్యక్షవర్గంగా శ్రీ అబోతులు నారాయణ, శ్రీ సూతి లక్ష్మయ్య వ్యవహరించారు ముందుగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఆగర్ల మూడి లక్ష్మీనారాయణ అకాల మరణానికి సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనాన్ని పాటించి జోహార్లు అర్పించారు

తరువాత రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు జాతీయ సమితి రిపోర్టును వివరించారు.

తదనంతరం శ్రీ కట్టా గౌరీనాథం తాలూకా పార్టీ కార్యకలాపాల సమీక్షను ప్రవేశపెట్టారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పేడవల్లి శ్రీరాములు తాలూకా పార్టీ నిర్మాణాన్ని గురించి వివరించారు. ప్రతినిధులు చాలా ఉత్సాహంగా తర్కల్లో పాల్గొని బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడానికి పనిచేస్తామని పార్టీ నిధి రు. 4000 లను వసూలు చేయడానికి, విశాలాంధ్ర వారపత్రికల చందాలను పెంచడానికి కోటాలు తీసుకున్నారు.

జిల్లా కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీనాథాని వెంకటస్వామి సందేశాన్నిచ్చారు.

తదనంతరం 23 మందితో తాలూకా సమితిని, 7 గురుతో తాలూకా కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ కట్టా గౌరీనాథం కార్యదర్శిగాను, శ్రీ కోట రాములు సహాయ కార్యదర్శిగాను. మిగతా కమిటీ సభ్యులు శ్రీ అబోతుల నారాయణ, బొనిగల అప్రహం, కన్నంరెడ్డి లక్ష్మయ్య, సూతి లక్ష్మయ్య, పన్నెం మల్లిభాగ్యనయ్యగార్లను ఎన్నుకున్నారు. తరువాత ఈ క్రింది తీర్మానాలు ఆమోదించడమైనది.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం వెంటనే గుర్తించి అన్ని రకాల సహకారాన్నందించాలి.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెను వెంటనే పరిష్కరించాలి.

రాజోలు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

అంతర్వేదిపాలెం, మే 16

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా కమ్యూనిస్టు సమితి ఇటీవల రామరాజులంకలో సమావేశమైంది. సమావేశానికి శ్రీ బోడపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు.

సమావేశం క్రింది తీర్మానాలను ఆమోదించింది.

తూర్పుబెంగాల్‌లో పాకిస్తాన్ సైనికులు సాగిస్తున్న దారుణ హత్యాకాండను నిరసిస్తూ అన్నివిధాల భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని, వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించాలని తీర్మానించడమైనది.

— రాష్ట్రంలో సమ్మె సాగిస్తున్న ఎన్.జి.వోలు, ఉపాధ్యాయులు, మునిసిపల్ కార్మికులు ఎడల సానుభూతిని ప్రకటిస్తూ ప్రభుత్వం తన మొండివైఖరిని విడనాడి, వీరికోర్కెలు అమోదించవలసిందిగా మరొక తీర్మానం చేయటం జరిగింది.

మే నెలాఖరు నాటికి పార్టీ సభ్యత్వం తాలూకాలో 300 పూర్తి చేయాలని, దానికై పని విభజన చేయటం జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ నుండి తొలగింపు

కరీంనగర్, మే 16

కరీంనగర్ తాలూకా వెంజర్ల గ్రామ కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం ఈ నెల 7 వ తేదీన జరిగింది. శ్రీ కంది కొండయ్య అధ్యక్షత వహించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి. మల్లయ్య, సహాయ కార్యదర్శి శ్రీ రంగరాజయ్య సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీయుతులు విశ్వనాథం, రాజయ్య, కుంభం రాజయ్య, ఉప్పులేటి శ్రీరాములు, బోడంపెల్లి మల్లయ్య, హుక్కు వెంకటయ్య పార్టీ పద్ధతులు, క్రమశిక్షణను ఉల్లంఘించి సంఘ పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి వారిని తొలగించడం జరిగింది.

వీరు చేతి బాంబులతో వెళుతుండగా మొగ్గుపాశెలు పట్టుబడ్డారు వారి నుండి దుకు తర్కలు పార్టీకి చేరి కలిగించినందుకు పార్టీనుండి తొలగించడం జరిగింది.

అదిలాబాద్‌లో బంగ్లాదేశ్ సహాయ నిధి వసూలు

అదిలాబాద్, మే 16

అదిలాబాదులోని బంగ్లాదేశ్ సహాయనిధి కమిటీ ఆధ్వర్యాన వివిధ రాజకీయపార్టీల నాయకులు, వర్తకులు, లాయర్లు, విద్యార్థులతో ఈనెల 8 వ తేదీ పూరేగింపు జరిగింది. ఈ సందర్భంలో వసూలు కాబడిన రు. 820 మిస్ ఎద్దుశాంతయ్య ఉపాధ్యక్షులు రాలుగావున్న కమిటీకి పంపబడింది.

పెద్దాపురం చేనేత సొసైటి పాలకవర్గంఅక్రమవిధానాలు

(విశాలాంధ్ర విలేకరి)

పెద్దాపురం, మే 16

పెద్దాపురం చేనేత సహకారసంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గం నిరంకుశంగా ప్రవర్తించింది.

ఈ పాలక వర్గం అధికారానికి వచ్చిన తర్వాత కామన్‌గుడ్ పరుగునుండి సహాయం చేయమని కొందరు పేదలు అభ్యర్థించినా వారికి సహాయం చేయకుండా తమ గ్రూపు వారికి 30 మందికి రు 2500 వంతుండ జరిగింది.

ఈ సమావేశానికి ముందు శ్రీబళ్ళ అప్పారావు, శ్రీ పడాల కృష్ణ కామన్‌గుడ్ పరుగు ఎవరెవరికి ఇచ్చింది తెలియజేయవలసి నదిగా ప్రశ్నించారు సభకు అధ్యక్షతవహించిన శ్రీ ముప్పన వీరరాజు చెప్పుటకు వీలు లేదని సమాధానం చెప్పారు అందుపై రహస్యంగా ఎంపికం చేసిన వారిపేర్లు శ్రీ బళ్ళ అప్పారావు సభ్యుల కోరికపై చదవను ప్రారంభించారు అంతలో డైరెక్టర్ శ్రీ మలిశెట్టి భద్రం సమావేశానంతరం చదివిస్తానని చెప్పి ఆపుచేయించారు

శ్రీ వీరరాజు మిరిట్సు పుస్తకంపై బుంటి వద్ద తీర్మానాలు రాసుకువచ్చి, ఎవెండా చదివేసి సమావేశానంతరం మినిట్సు పుస్తకం తీసుకొని వెళ్ళిపోయారు చేసిన వాగ్దానం చెల్లించకుండా వెళ్ళినందుకు సభ్యులు అధ్యక్షుణ్ణి నిగ్గదీశారు లిస్టు చదువుటకు ధైర్యం లేక నేమ్మదిగా సమావేశ స్థలం నుంచి జారుకున్నారు.

మిగిలిన సభ్యులకు శ్రీ బళ్ళ అప్పారావు ఆ లిస్టు చదివి వినిపించారు.

గుంతకల్లు స్పిన్నింగు మిల్లు దెలిగేటు ఎన్నికలలో ప్రతిపక్షం శ్రీ కాకర్ల అప్పల స్వామికి పోటీ పెట్టింది. అనలు ఓటింగు తీసుకోకనే తమ అభ్యర్థి శ్రీ బి జనవరాజు నెగ్గినట్లు మినిట్సు అధ్యక్షుడు రాసుకున్నారు.

1969-70 జమా బడ్జెట్లు 1970-71; 1971-72 బడ్జెట్లపై కూడా ప్రతిపక్షం ఆమోదం లేకనే ఓటింగుకు పెట్టమని కోరినప్పటికీ నిరంకుశంగా ఏకగ్రీవంగా ఆమోదించినట్లు అధ్యక్షులు రాసుకున్నారు.

ఈ పాలక వర్గం అధికారానికి వచ్చిన తర్వాత సుమారు రు. 20 వేలు సొసైటి ధనం దుర్వినియోగం అయింది. అయినప్పటికీ అధికారులు ఎట్టిచర్యా తీసుకోవడంలేదు.

ఈనెల 13వ తేదీ జరిగిన సర్వసభ్య సమావేశం గురించి 7 రోజుల ముందుగా సభ్యులకు నోటీసులు జారీ చేయవలసివుండగా అలా నిబంధన ప్రకారం నోటీసులు కూడా జారీచేయబడలేదు. కొందరికి నోటీసులు కూడా జారీచేయబడలేదు.

అక్రమ ఎర్పాటులలో జరిగిన యీ సమావేశంలో చేయబడ్డ నిర్ణయాలు చెల్లనేరవని రాష్ట్ర చేనేత మంత్రికి సభ్యులు తెలియజేయడం జరిగింది.

పార్వ

పరిస్థితి అదుపులోవున్నట్లు ఈజిప్టు అధ్యక్షుని ప్రకటన

కైరో, మే 15

ఈజిప్టులో పరిస్థితి అదుపులో వున్నట్లు అధ్యక్షులు అన్వర్ సాదత్ నేడు ప్రకటించారు.

కొంతమంది మాజీ మంత్రులు తనను పదవీచ్యుతుడిని చేసేందుకు చేసిన ప్రయత్నాన్ని వమ్ముచేశానని దేశప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ సాదత్ అన్నారు.

అరబ్ సోషలిస్టు యూనియన్ పార్టీలో తీవ్ర సంస్కరణలు తీసుకొస్తానని సాదత్ ప్రకటించారు.

రాజీనామా చేసిన మంత్రులందరినీ గృహ నిర్బంధంలో వుంచినట్లు తెలుస్తున్నది.

సాదత్‌కు తోడ్పాటు ప్రకటిస్తూ వేలాది మంది కైరో వీధులలో ప్రదర్శన జరిపారు. దేశంలో చెడ్డపనులను నిర్మూలించండి అంటూ వారు నినాదాలు చేశారు.

మరికొంతమంది ముఖ్యులయిన నాయకుల కొరకు భద్రతాదళాలు గాలిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

యారోజు సాదత్ తన కార్యాలయానికి హాజరయ్యారు. ఆయనకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన తోడ్పాటు సందేశాలను స్వీకరించారు.

జనవరి పౌజీతోపాటు అరబ్ సోషలిస్టు యూనియన్ అగ్రనాయకులు 6 మంది గృహ నిర్బంధంలో వున్నట్లు కైరో రేడియో తెలిపింది.

గూఢచారిశాఖాధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ ఇస్మాయిల్ అలీని నియమించారు. జాతీయఅసెంబ్లీ స్పీకర్‌గా హఫీజ్‌బదావీని ఎన్నుకొన్నారు.

గృహ నిర్బంధాలు కాక అనేకమంది సోషలిస్టు యూనియన్ నాయకులను అరెస్టు చేసినట్లు ప్రకటించారు.

మచిలీపట్నంలో యన్. జి. వో. ల సభ

మచిలీపట్టణం, మే 15

రాష్ట్ర జె. సి. ఇ. కన్వీనర్ శ్రీ బి. రామకృష్ణారావును అరెస్టు చేయడం పట్ల ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ నేడిక్కడ యన్. జి. వో హాలులో జరిగిన ఒక సభలో తీర్మానాన్ని ఆమోదించారు.

యస్టీవో హాలులో జరిగిన సభకు శ్రీ ఎస్. వి. అప్పారావు అధ్యక్షత వహించారు.

సభలో కార్మిక నాయకులు శ్రీయుతులు సుబ్బారాయశాస్త్రి, మహమ్మద్ అక్బర్, రంగాచారి, భాస్కరరావు, కామేశ్వరరావు, సుబ్రహ్మణ్యశాస్త్రి, పీటర్, శ్రీమతి సుధాదేవి ప్రసంగించారు.

విజయవాడలో సభ

విజయవాడ, మే 15

తిరుపతిలో పోలీసు కాల్పుల్లో మరణించిన ఉద్యోగుల మృతికి సంతాపం వ్యక్తం చేయడానికి నేడిక్కడ కృష్ణాజిల్లా జె. సి. ఇ. ఆధ్వర్యాన సభ జరిగింది.

ప్రభుత్వమూ, పోలీసులు కొనసాగిస్తున్న దురాగతాలను విశదంగా అండిస్తూ, ఉద్యోగుల ఉద్యమాలను బుల్లెట్లు అణచజాలవని, వెక్కు మంది వక్తలు సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

తర్వాత, తిరుపతిలో పోలీసులు చేసిన అ ఘాయిత్యాలను ఖండిస్తూ ఒక తీర్మానాన్ని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

సభలో శ్రీయుతులు చలసాని వెంకట రత్నం, ఆదిశేషయ్య, శర్మ, శ్రీనివాస రావు, భాస్కరరావు మదార్ ప్రభృతులు ప్రసంగించారు.

రాజమండ్రిలో 2 వేల మంది మౌన ప్రదర్శన

రాజమండ్రి, మే 15

తిరుపతిలో ఈ నెల 12వ తేదీన పోలీసు కాల్పులలో మరణించిన వారికి తీవ్ర సంతాపాన్ని తెలియచేస్తూ నేడిక్కడ 2 వేలమంది ఉద్యోగులు మౌన ప్రదర్శన జరిపారు. పట్టి బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించారు. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సభ డిమాండ్ చేసింది.

కనిగిరిలో

తిరుపతి కాల్పులలో మరణించిన వారికి సంతాప సూచకంగా కనిగిరిలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన అనంతరం జరిగిన సంతాప సభలో ప్రసంగిస్తూ శ్రీయుతులు వి. హనుమంతరావు, యస్. కె. మొహిద్దీన్, యస్. కాసింలు ప్రభుత్వ నిర్బంధ కాండను తీవ్రంగా అండించారు.

మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ సభ తీర్మానాన్ని ఆమోదించింది.

సభకు శ్రీ యం. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సంతాపం

ఆంధ్రప్రదేశ్ బంద్ సందర్భంగా తిరుపతిలో పోలీసుల కాల్పులలో ప్రాణాలొడ్డిన ఉద్యోగుల కుటుంబాలకు కృష్ణాజిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం తీవ్రసంతాపాన్ని తెలియజేసింది.

ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొనకుండా ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరిపి సమ్మె పరిష్కారానికి చొరవ చేయాలని సంఘ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



బొకారో ఉక్కు కర్మాగారంలో నిర్మించబడుతున్న బిలవ కన్వర్టరు దృశ్యం.

ఉపాధి కల్పన

శ్రీ అచ్యుతమీనన్ వివరణ

తిరువనంతపురం, మే 15

రు. 50 కోట్లతో ప్రారంభించబోయే ఉపాధికల్పన ముమ్మర పథకం అమలుతో, కేరళలోని ఒక్కొక్కజిల్లాలో 1000 మందికి 10 మాసాలపాటు ఉద్యోగం కల్పించే అవకాశం లభిస్తుందని, ఉద్యోగులకు నెలకి రు. 100 తక్కువకాని వేతనం లభిస్తుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడిక్కడ వెల్లడించారు.

తిరువనంతపురంలోని పంచాయతీల, బ్లాకుల ప్రతినిధుల నుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై విషయం వెల్లడించారు.

ఉపాధి కల్పన ముమ్మర పథకం అమలుకు కేంద్రం ఇప్పటికే తమ రాష్ట్రానికి రు. 1.25 కోట్లు మంజూరుచేసిందని ఆయన తెల్పారు.

ఇటీవల సింహళంలో జరిగిన తిరుగుబాటును గూర్చి ప్రస్తావిస్తూ, అక్కడ నిరుద్యోగులైన యువకుల నిరాశా నిస్పృహలు ఆ తిరుగుబాటుకు కారణభూతమయ్యాయని, సింహళం సంఘటనలు భారత్‌కు, తదితర వర్ధమాన దేశాలకు హెచ్చరికగా వున్నాయని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారం

ప. బెంగాల్ మంత్రి హామీ

కలకత్తా, మే 15

మూతపడిన మిల్లులను, ఫ్యాక్టరీలను తెరవడం ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గించడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని పశ్చిమ బెంగాల్ కార్మికమంత్రి శ్రీ గోపాల్‌దాస్‌నాగ్ ఈరోజు శాసనసభలో చెప్పారు.

రాష్ట్రంలో గత సంవత్సరం 4 లక్షల 46 వేలమంది నిరుద్యోగు లుండగా, ఈ సంవత్సరం వారిసంఖ్య 6 లక్షల 48 వేలకు పెరిగిందని ఆయన ఒక సభ్యుని ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా, స్థానికులను మాత్రమే రిక్రూట్ చేసుకోవలసిందిగా అన్ని ప్రైవేట్ పారిశ్రామిక సంస్థలపైనా వత్తిడి తేవానికి తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

ద్రవిడ కజగం సభలో వివాదాస్పద చిత్రాలు

అధికార్ల అభ్యంతరం

మద్రాసు, మే 16

తిరుచిరాపూరుజిల్లా తిరువరూర్‌లో శ్రీరామరు తప్పుతాగినట్లు చిత్రించిన ఒక పటాన్ని ద్రవిడకజగం నాయకుడు శ్రీ రామస్వామి నాయకర్ ప్రదర్శించబోగా అధికార్లు అనుమతి ఇవ్వలేదు. అట్టి చర్య హిందువుల భావాలను గాయపరుస్తుందని వారు చెప్పారు.

రెండు రోజులపాటు ఇక్కడ జరుగనున్న ద్రవిడ కజగం మహాసభలో ఈ చిత్రాన్ని ప్రదర్శించాలని శ్రీ నాయకర్ భావించారు. గత జనవరిలో సేలంలో జరిగిన ద్రవిడకజగం మహా సభలో ఇట్టి చిత్రాలే ప్రదర్శించగా వానిపై నిషేధం విధించారు.

సర్చుల వేతనాలు హెచ్చింపు

న్యూఢిల్లీ, మే 16

అగ్నిరక్షక సర్చులు, మిడ్‌వైఫ్‌ల వేతనం నెలకు రు. 60 నుండి 75 వరకు హెచ్చించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ మంత్రిత్వశాఖ యీ మేరకు నిర్ణయించింది.

దేశంలోని 301 కేంద్రాలలో శిక్షణ పొందుతున్న 5 వేలమంది అగ్నిరక్షక సర్చులు, మిడ్‌వైఫ్‌లు దీనివల్ల లాభం పొందుతారు. 4వ ప్రణాళికాంతానికి దేశంలో 60 వేల మంది సర్చుల అవసరం ఉంది.

ప్రస్తుతం వివిధ కేంద్రాలలో 30 వేల మంది ఎ. యన్. యం. లు ఉన్నారు. అంటే 10 వేల మంది వ్యత్తులకు ఒక్క ఎ. యన్. యం. చొప్పున ఉన్నారు.

సాదిక్ అలీ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

రామసుబాగ్‌సింగ్ వర్గాలమధ్య రాజీ కుదరక చీలిక ఏర్పడే సూచనలు కల్పించడంతో శ్రీ సాదిక్ అలీ నాయకత్వ దృష్టికి వచ్చింది.

తాత్కాలిక ఏర్పాటు క్రింద తాను అధ్యక్ష పదవిని స్వీకరించగలనని శ్రీ సాదిక్ అలీ స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ సాదిక్ అలీ ప్రతినిధుల నుద్దేశించి ప్రసంగిస్తూ నూతన అధ్యక్షుని సాధ్యమైనంత త్వరలో ఎన్నుకోవాలని కోరారు. ఇందుకై తగిన చర్యలు కనుగొనేందుకై కార్యవర్గాన్ని త్వరలో సమావేశపరచగల నన్నారు.

శ్రీ యస్. కె. పాటిల్ ఆర్థిక, రాజకీయ తీర్మానాలపై తమ ప్రసంగాన్ని ముగించగానే శ్రీ నిజలింగప్ప యీ విషయాన్ని ప్రకటించారు.

అసంతృప్తి

పార్టీ అధ్యక్షుని ఎన్నికపై బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రతినిధులు తమ అసంతృప్తిని బహిరంగంగానే ప్రకటించారు.

శ్రీ ముఖర్జీ దేశాయ్‌ను సంతృప్తి పరచేందుకై శ్రీ సాదిక్ అలీని ఎన్నుకున్నారని వీరు వ్యాఖ్యానించారు

ఉత్తరప్రదేశ్ ప్రముఖ నాయకులు శ్రీ నాథ్‌కిషోర్ తమ అసంతృప్తిని వెల్లడిస్తూ సమావేశాన్నుండి అర్ధంతరంగా వెళ్ళిపోయారు.

పార్టీ నిర్మాణాన్ని కైవసం చేసుకొనగలమని రామసుబాగ్ సింగ్ వర్గం ఆశిస్తున్నది. శ్రీ సాదిక్ అలీ ఎన్నిక తాత్కాలికమేనని యీ వర్గం వాదిస్తున్నది.

వ్యాఖ్యకు రామ్‌సుభాగ్ సింగ్ నిరాకరణ

సిండికేట్ అధ్యక్షుని ఎన్నికపై వ్యాఖ్యానించేందుకు డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నిరాకరించారు

వ్యాఖ్య చేయవలసిందని పత్రికా విలేకరులు పదే పదే కోరగా, "ప్రస్తుతం నేనేం చెప్పగలను" అని జవాబిచ్చారు

పార్టీ వ్యవహారాలలో దీర్ఘకాలంవున్న అనుభవంతో శ్రీ సాదిక్ అలీ పార్టీకి మంచి సేవచేయగలరని శ్రీ కామరాజ్ అన్నారు.

పార్టీ అధ్యక్షునిగా శ్రీ సాదిక్ అలీ కన్నా మరో మంచి వ్యక్తి వుండగలరని తాను భావించటంలేదని శ్రీ యస్. యస్. మిశ్రా అన్నారు.

పాటిల్ కొత్త నినాదం

మన్సీనగర్, మే 16

ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే శ్రీ యస్. కె. సేన్‌వర్మను ఎన్నికలప్రచార అధికారి పదవినుండి తొలగించవలసే కొత్త నినాదాన్ని సిండికేట్ నాయకులు శ్రీ యస్. కె. పాటిల్ యిచ్చారు.

సిండికేట్ రాజకీయ తీర్మానం రెండవ రోజు చర్చలో పాల్గొంటూ ఎన్నికలకమిషన్ ప్రధానాధికారిగా శ్రీ సేన్‌వర్మ కొనసాగినంతకాలం దేశంలో ప్రజాస్వామ్యం సురక్షితంగా వుండదని అన్నారు.

పార్లమెంటులో మధ్యంతర ఎన్నికల విషయాన్ని ప్రస్తావించినప్పుడు ఎన్నికల సన్నాహాలు వెంటనే పూర్తిచేయటం సాధ్యం కాదుకాబట్టి ఎన్నికలు జరిగే అవకాశం లేదని శ్రీ సేన్‌వర్మ ప్రకటించారు. తరువాత ఆరు వారాలలో ఏర్పాట్లు పూర్తి చేయగలనన్నారు. ఆయన ప్రకటనను ఆధారం చేసుకొని ఎన్నికలకు ప్రధానమంత్రి ఉత్తర్వు చేశారని శ్రీ పాటిల్ అన్నారు.

చర్చలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ జె. సి. కొండయ్య పాల్గొంటూ అన్ని ప్రజాతంత్ర, సోషలిస్టు శక్తులను సమీకరించే చారిత్రాత్మకమైన ప్రశ్నను సిండికేట్‌ను నిర్వహించాలని అలాచేయలేనిదే పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాన్ని నిర్మించలేదని అన్నారు.

ఉద్యోగం లభించే వరకు నిరుద్యోగ యువకులకి నెలకు రు. 100లు యివ్వాలనే ప్రతిపాదన తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

సంజీవరెడ్డి ప్రసంగం

కాంగ్రెసు పార్టీతో గౌరవ ప్రదమైన ఐక్యత సాధ్యంకానట్లయితే మిగిలిన ప్రత్యామ్నాయం దేశంలో చీలిపోయివున్న సోషలిస్టు శక్తులను సంఘటిత పరచటమేనని శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ప్రజాతంత్ర సోషలిజంలో విశ్వాసంవున్న పార్టీ లన్నింటినీ దగ్గరకు చేర్చేందుకు సిండికేట్ చొరవతీసుకుంటే, శ్రీమతి గాంధీ హామీలు అమలుపరచటంలో విఫలమయినప్పుడు ఆ బాధ్యతను తీసుకునే ప్రత్యామ్నాయ ప్రజాతంత్ర సంఘటన ఏర్పడగలదని అన్నారు.

ఇది సాధ్యం కానట్లయితే ప్రజాస్వామ్యానికే ముప్పు వస్తుందని అన్నారు.

కొత్త సభ్యులను కార్యవర్గంలోకి తీసుకోవలసిందిగా కొత్త అధ్యక్షుడిని కోరారు. సరికొంత మంది వైస్ ఛైర్మన్లు పెంచుకున్నారు. పార్టీకి యిది అడ్డంగావున్నది అని అంగీకరించారు.

బెంగాల్ ప్రతినిధి ప్రఫుల్ ఎస్సేరి మాట్లాడుతూ పార్టీ అనుసరించిన విధానాలను తీవ్రంగా పరిశీలించాలన్నారు పార్లమెంటులో రాజధర్మాణాల రద్దు బిల్లును వ్యతిరేకించటం ద్వారా పార్టీ తీవ్రమయిన తప్పిదం చేసిందని అయన అన్నారు. మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ అవకతవకలు చేసిందంటూ తీర్మానంలో పేర్కొన్న పేరాగ్రాఫ్‌ను తొలగించాలని కోరారు.

తాలివార్తలు

న్యూస్సీనగర్, మే 16

ఇక్కడ జరుగుతున్న సిండికేట్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో అధ్యక్ష ఎదవికి ఎన్నికల విషయమే ప్రధానమైందిగా ఉంది. అందరికీ ఏకాభిప్రాయం గల్గిన వ్యక్తిని చూడాల్సిందిగా నిజలింగప్పను నిన్నరాత్రి కార్యవర్గం కోరిన అనంతరం నిన్నరాత్రి అంతాను నేడు పగలు అంతాను, శ్రీ నిజలింగప్ప అన్ని వర్గాల గ్రూపులు అన్ని రాష్ట్రాల ప్రతినిధి వర్గాలతో చర్చలు జరిపారు. అయినా నేటి రాత్రి నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసే సమయానికి కూడా పోటీచేస్తున్న నలుగురు ఎవరూ ఉపసంహరించక పోవటంతో అందరూపోటీచేస్తున్నట్లే తేలింది. అయినా ఇంకా శ్రీనిజలింగప్ప తన ప్రయత్నాలు మానలేదు. ఇలా ఉండగా అసలు అందరికీ ఏకాభిప్రాయం గల వ్యక్తిని ఎన్నిక చేయాల్సిందిగా శ్రీ నిజలింగప్పను కార్యవర్గం కోరటంలో గల బౌచిత్యాన్ని కొందరు ప్రతినిధులు నేడు సభలో ప్రశ్నించటంతో నాయకత్వానికి గాభరా పుట్టింది. అప్పుడు హడావుడిగా వారితోను వీరితోను సంప్రదించి ఎదోవిధంగా వారిని కాంత పరిచారు

సోషలిస్టు దేశాల సమావేశం

ఎస్. ఎస్. పి. ప్రతిపాదన

కాన్పూర్, మే 16

బంగ్లాదేశ్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమయిన చర్యలేమి తీసుకోకపోతే వచ్చే అక్టోబరులో ఢిల్లీలో అన్ని సోషలిస్టు దేశాల సమావేశానికై యస్. యస్. పి. పిలుపిస్తుందని ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ ఫెర్నాండెజ్ నేడిక్కడ అన్నారు.

బంగ్లాదేశ్‌నుండి వస్తున్న కాందిశీకుల సంఖ్య వచ్చే వారానికి కోటికి చేరుకుంటుందని అయన అన్నారు. కాందిశీకుల రాకవల్ల రాజకీయ, సామాజిక ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని అన్నారు.

ఈసమస్య పరిష్కరించడానికి పాకిస్తాన్‌తో తలపడడం ఒక మార్గమని శ్రీ ఫెర్నాండెజ్ భావించారు.

అలెప్పీలో నక్సలైట్లకై గాలింపు చర్యలు

అలెప్పీ, మే 16

అలెప్పీ చుట్టుప్రక్కల ప్రాంతాలలో నక్సలైట్ల కార్యకలాపాలను పోలీసులు కనిపెట్టారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

ఇక్కడ 12 నక్సలైట్ గ్రూపులు వున్నాయి ఇందులో 100 మంది పని చేస్తున్నారు. ఇప్పటికి కొంతమందిని అరెస్టు చేశారు, పోలీసుల పరిశోధన ఇంకా సాగుతున్నది.

మండి నియోజక వర్గంలో పోలింగ్

సిమ్లా, మే 16

హిమాచల్ ప్రదేశ్ మండి పార్లమెంటరీ నియోజకవర్గంలోని కొన్ని జిల్లాలలో నేడు పోలింగ్ జరిగింది. అయితే పోలింగ్ బాగా మందకొడిగా ఉందని అక్కడినుండి వచ్చిన వార్తలు తెలిపాయి. గత మార్చిలో యీ ప్రాంతాలలో మంచు విపరీతంగా కురవడం వలన పోలింగ్ నిలిపివేశారు

చరిత్రలో మొదటి సమ్మె

చరిత్రకు తెలిసినంతవరకు దాఖలాకు చరిత్రలో నమోదైన మొట్ట మొదటి కార్మిక సమ్మె ఇప్పటికి మూడు వేల ఐదు వందల సంవత్సరాలకు పూర్వం జరిగింది

ఈజిప్టురాజు ఫరోవా పెద్ద పిరమిడ్ నిర్మాణం చేయిస్తున్నాడు. ఆ నిర్మాణంలో పనిచేసే వేలాది కార్మికులకు జీతాలివ్వలేదు. అధికారులు. కార్మికులెంతో ప్రయత్నించారు. కొనకు విసుగెత్తి సమ్మె కట్టారు. ఇరవై నాలుగు గంటలసేపు ధర్నా చేశారు. అధికారులు అప్పుడు దిగి వచ్చి పాత జీతాల బకాయిలు చెల్లించారు.

ఈ విషయం ఈజిప్టు నేలిన 20 వ వంశంవారి అధికార పత్రాలలో వుంది. ఈ వంశం క్రీస్తుపూర్వం రెండవ సహస్రాబ్దినాటిది. ఆ పత్రాలలో సమోదైన సమ్మె ఉదంతం యథాతథంగా ఇది:

20 వ సంవత్సరం పెనెడ్ ఋతువులోని రెండవ మాసం 10 వ రోజు.

ఆ రోజున నెక్రోపొలిస్ చుట్టూవున్న ప్రాకారాన్ని జట్టులోని కార్మికులు ఈవలకు వచ్చారు. "మాకు ఆకలేస్తోంది. ఇప్పటికే ఈనెలలో 18 రోజులు గడిచిపోయాయి" అన్నారు.

వారు "మెంబిపెరో" దేవాలయంవెనుక తిష్ట వేశారు.

అప్పుడు వారివద్దకు "రహస్యసమాధి" కాలూకు గుమాస్తా, ఇద్దరు కార్మిక మేస్త్రీలు, ఇద్దరు ప్రతినిధులు, ఇద్దరు పోలీసు అధికారులూ వచ్చారు.

వారు కార్మికులను చీవాట్లు పెట్టి "పనిలోకి వెళ్ళండి" అని గద్దించారు.

కార్మికులు దీన్ని విరసిస్తూ వచ్చారా? మాకు శక్రవర్తితో పనుంది అన్నారు.

వారు ఆ పనులూ, రాత్రికూడా అ నెక్రోపొలిస్‌లోనే ధర్నా చేసి కూర్చున్నారు.

మాత్ హెచ్చాత్ అనే దేవాలయం కాలూకు గుమాస్తా, దేవాలయ పూజారులు వచ్చి కార్మికులు చెప్పినదంతా విన్నారు.

కార్మికులు చెప్పినది: "మా కాళలి పేస్తోంది. దాహం వేస్తోంది అందుకనే ఇక్కడికి వచ్చాం. మాకు బట్టలులేవు. తమురులేదు. తినడానికి చేవట్లేవు. కనీసం కూరాకు కూడా లేదు. ఈ సంగతి శక్రవర్తితో చెప్పండి. వజీరుగారితోకూడా చెప్పండి. మాకు తిండిదొరికే మార్గం చూడండి."

ఆ రోజే వారికి క్రితంనెల కాలూకు భృతి బకాయిలు చెల్లించారు

— అధికార పత్రం
20 వ వంశం
క్రీ. పూ. ద్వితీయ సహస్రాబ్దం

భూ ఉపగ్రహ కమ్యూనికేషన్ కేంద్రం ఏర్పాటు

బహుగుణ వివరణ

లూధియానా, మే 16

ఉత్తర భారతదేశంలో ఒక భూఉపగ్రహ కమ్యూనికేషన్ కేంద్రం ఏర్పరచబడుతుంది, రెండు సంవత్సరాలలోగా ఇది పని ప్రారంభిస్తుందని కమ్యూనికేషన్ మంత్రి శ్రీ బహుగుణ నేడిక్కడ చెప్పారు.

ఈ కేంద్రం ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయనీ అయితే స్థలం మాత్రమే ఇంకా చూడవలసివుందని అన్నారు. నైనీ వద్ద ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీ జూన్ నుండి పని ప్రారంభిస్తుంది. జూన్ మాసాంతానికి లూధియానా ఆటో మేటిక్ ఎక్స్ఛేంజి పని ప్రారంభిస్తుందని తెలిపారు.

సోవియట్ ప్రతిపాదనపై జర్మనీ ఆసక్తి

బాన్, మే 16

యూరప్‌లో సైనిక బలగాలను తగ్గించేందుకు చర్చలు ప్రారంభం కావాలనే సోవియట్ ప్రతిపాదనపై పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నిన్న ఆసక్తిని ప్రకటించింది.

ప్రభుత్వ ప్రతినిధి కొనార్డ్ అడ్నౌర్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ చేసిన ప్రతిపాదనపట్ల పశ్చిమ ప్రభుత్వం ఆసక్తికి ఎక్కువ ప్రాధాన్యతను ప్రకటిస్తున్నదని అన్నారు.

"కేరళలో పి.డి.చట్టం అవశ్యకత లేదు"

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఉద్ఘాటన

కొట్టాయం, మే 16

పి. డి. చట్టాన్ని వినియోగించుకోవలసిన పరిస్థితి కేరళలో ఉద్భవించలేదని, కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడిచ్చట విలేకరులతో అన్నారు.

పి. డి. చట్టాన్ని తమ రాష్ట్రాలలో ప్రవేశపెట్టడంకాని, ప్రవేశపెట్టక పోవడం కాని అయా రాష్ట్ర ప్రభుత్వాల అభీష్టంపై ఆధారపడి వుంటుందని శ్రీ అచ్యుతమీనన్ తెలిపారు.

ఇతర రాష్ట్రాలలో ఉన్న సమస్యలను కేరళరాష్ట్రంలో నిసమస్యలుపరిష్కారాలవ్యత్యాసం ఉందని, ఉదాహరణకు ఇడిక్కి ప్రాజెక్టులాంటి కార్మిక సమస్యలను పి.డి. చట్టం పరిష్కరించగలదా? అని ఆయన ప్రశ్నించారు.

శాస్త్రీయ పరిశోధనలు

కొట్టాయం, మే 16

వారశాలల్లోనూ, విశ్వవిద్యాలయాలలోనూ, శాస్త్రీయ పరిశోధనల ప్రాముఖ్యం ఎంతైనా వుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు పాలయ్‌లో జరిగిన స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఆధునిక ప్రపంచానికి విజ్ఞానశాస్త్రంలో అభివృద్ధికిగల అవకాశాన్ని యువకుల అవసరం ఎంతయినా వుందని ఆయన అన్నారు.

"ఇంగ్లీషును నిర్మూలించాలి" అన్న ఎస్. ఎస్. పి. నినాదంపట్ల శ్రీ మీనన్ వివరాలు వ్యక్తం చేశారు.

ఆంగ్ల భాషను విపర్యయంచాలనేదం ఒక రకమైన పిచ్చితనం అని, అది గొప్ప సంపద్వంతమైన భాష అని ఆయన అన్నారు.

సాదత్‌కు సైన్యం తోడ్పాటు

కైరో, మే 16

అధ్యక్షులు అన్వర్ సాదత్‌కు ఈజిప్టు సాయుధదళాలు పూర్తిగా తోడ్పాటునిస్తాయని ఈజిప్టు నూతన యుద్ధశాఖ మంత్రి జనరల్ మహ్మద్ అహ్మద్ సాదిక్ నిన్న రాత్రి ప్రకటించారు.

అవసరమయితే బలాన్ని ఉపయోగించి అయినా ఇజ్రాయిల్ ఆక్రమిత భూ భాగాన్ని విడుదల చేసేందుకు వారు సిద్ధంగా వున్నారని తెలిపారు.

సమాచారశాఖ సహాయ కార్యదర్శి తొలగింపు

ఈజిప్టు సమాచారశాఖ సహాయ కార్యదర్శి మునిర్ హఫీజ్‌తోపాటు బదుగురు ఉన్నతాధికారులను పదవుల నుండి తొలగించారు.

అధ్యక్షులు శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన మంత్రివర్గం బుధవారం సమావేశమవుతుందని ఫ్రెంచ్ న్యూస్ ఏజెన్సీ వార్తా సంస్థ తెలిపింది.

సాదత్ ప్రకటనపై ఇరాన్ వార్తా సంస్థ ఖండన

మాజీ ఉపాధ్యక్షులు అలీస్బాదీ నాయకత్వంగల గ్రూప్ తనను పదవీచ్యుతుణ్ణి చేసేందుకు ప్రయత్నించిందనే సాదత్ ప్రకటనను ఇరాన్ వార్తాసంస్థ ప్రకటించింది

ఈ గ్రూప్ మరి ఎన్నినట్లయితే వారిని ఎవరూ సమర్థించలేరని ఈ వార్తాసంస్థ పేర్కొన్నదని బాగ్దాద్ రేడియో తెలిపింది.

సోవియట్ న్యూస్‌ప్రింట్ దిగుమతిపై చర్చలు

మాస్కోకు ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, మే 16

వార్తా పత్రికల రిజిస్ట్రార్ శ్రీ కె. యన్. బాంబయ్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం మాస్కో బయలుదేరి వెళ్ళింది.

సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలనుండి 50 వేల మెట్రిక్ టన్నుల న్యూస్ ప్రింట్‌ను కొనుగోలుచేసే విషయమై సంప్రదింపులు జరిపేందుకు యీ ప్రతినిధి వర్గం మాస్కో వెళ్ళింది.

ప్రతినిధివర్గం మాస్కో, వార్సా, ఫ్రాన్స్‌లను సందర్శిస్తుంది.

భారత దేశంలో ప్రస్తుత అవసరాలను తీర్చేందుకు 2 లక్షల మెట్రిక్ టన్నుల న్యూస్‌ప్రింట్ కావాలని వుంటుంది. 40 వేల మెట్రిక్ టన్నుల న్యూస్‌ప్రింట్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. మిగిలిన దానిని దిగుమతి చేసుకుంటున్నారు.

4 గురు పత్రికా సంపాదకులపై సైనిక విచారణ

లాహోర్, మే 15

మార్చి8వ తేదీన విధింపబడిన మార్షల్ లా ఉత్తర్వులనుదిక్కరించారనే ఆరోపణపై రాజోరి పత్రికల సంపాదకులను నలుగురిని సైనికకోర్టు విచారింపనున్నది.

నిన్న వెల్వడిన అధికార ప్రకటన ద్వారా యీ విషయం వెల్లడైంది.

ఏదైనా రాజకీయ సమస్యపై ఆందోళన, కాసనోల్లంఘనలను రెచ్చగొట్టే వార్తలను, వ్యాసాలను ప్రచురించగూడదని పాక్ ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీచేసింది.

పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్ బ్రాంచికి ప్రారంభోత్సవం

గౌహతిలో

గౌహతి, మే 16

తూర్పు భారత దేశంలో పారిశ్రామిక అభివృద్ధికిగాను వాణిజ్యవేత్తలకు సౌకర్యాలను ఏర్పరచేందుకు పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్ బ్రాంచి గౌహతిలో నేడు తెరవబడింది.

ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ సి. డి. జన్నా ప్రసంగిస్తూ అస్సాం, మేఘాలయా, నాగాలాండ్, ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధిపరచే అవకాశం కల్పించబడుతుందన్నారు, పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తింపబడిన జిల్లాలలో పరిశ్రమలను నెలకొల్పేందుకు, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, యీ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, త్రిపురలలో అనేక జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా ప్రణాళికా సంఘం గుర్తించిందని. ఈ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వసంస్థలు రాయితీలివ్వడం ద్వారా సహాయం చేయాలని సూచించిందని ఆయన చెప్పారు.

కోటి రూపాయల పెట్టుబడికి మించని పథకాలకు రాయితీలు వర్తిస్తాయని అయన నన్నారు.

విశాఖలో సర్వేపని

ఉక్కు కర్మాగార నిర్మాణానికి

హైదరాబాద్, మే 15

హిందూస్తాన్ ఉక్కు నిర్మాణం, సర్వే ఆఫ్ ఇండియాలకు చెందిన అధికారులు విశాఖపట్నంలో ఉక్కు క

జాతీయ-అంతర్జాతీయ వార్తలకు
విశాలాంధ్ర
(రాజకీయ వార పత్రిక)
చదవండి! చదివించండి!!

"పరదేశి" చిత్రం చూసే ప్రేక్షకులకు ముఖ్య గమనిక

హిందీ భాషలో కొన్ని వేల ప్రతులు అమ్ముడయిన ఒకనవల ఆధారంగా ఈస్టమన్ కలర్‌లో సరికొత్తగా నిర్మించబడింది ఈ "పరదేశి" చిత్రం. ఇప్పుడు ఉత్తర హిందుస్తాన్‌లో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న యీ చిత్రాన్ని యీదిగువ కేంద్రాలలో నెడే చూడండి!

విజయవాడ - శ్రీ మారుతీ
వైజాగ్ - జగదాంబా
70 M.M. (A C.)
రాజమండ్రి - అప్సర

—శ్రీ వెంకటరమణ టికీస్

SUVARNA

మనుషులు పుట్టింది కోతులులోంచి. కొండముచ్చులలోంచి అని యిలాంటి వారే గుర్తు చేస్తుంటారు!

అమెరికాకు యివ్వవలసిన భారత్ రుణం పెరుగుదల

న్యూఢిల్లీ, మే 16

అమెరికా సహాయ కార్యక్రమం క్రింద భారతదేశానికి రు. 7,421 కోట్లు సహాయం లభించింది. అమెరికా సహాయం తీసుకున్న దేశాలలో భారత్‌దే అగ్రతాంబూలం. భారతదేశం వినియోగించుకున్న విదేశీ సహాయం మొత్తంలో అమెరికా సహాయం 46.5 శాతం వుంది.

ఢిల్లీలోని అమెరికా సమాచారశాఖ విడుదల చేసిన సమాచార పత్రంలో పై అంశాన్ని తెలియజేశారు.

మనదాకీయు అర్థిక వ్యవస్థపై అమెరికాకు, తదితర అమెరికా సంస్థలకు ఎంత పట్టు వున్నదీ పై సమాచార పత్రంలో స్పష్టంగానే తెలియుతోంది.

విదేశ సహాయక సంస్థలు, విదేశాలకు సహాయం నిమిత్తం అధికార పూర్వకంగా కేటాయించిన రు. 13,719 కోట్ల మొత్తంలో, భారతదేశం రు. 11,935 కోట్లు వినియోగించుకుంది, అయితే ఈ మొత్తంలో రు. 6,784 కోట్ల సహాయం అమెరికానుండి లభించింది అదే సమయంలో అమెరికా (ప్రోత్సాహంతో నెలకొల్పబడిన వరల్డ్‌బ్యాంక్, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధికార పూర్వకంగా కేటాయించిన రు. 1764 కోట్ల మొత్తంలో, భారత్ రు. 1478 కోట్లు వినియోగించుకుంది. విదేశీ సహాయం మొత్తంలో 12.3 శాతం సహాయాన్ని మన దేశం వినియోగించుకుంది.

ఇదే సమయంలో సోవియట్ యూనియన్ సహాయం రు. 1031 కోట్లు అందులో రు. 870 కోట్లు (విదేశీ సహాయం మొత్తంలో 5.6 శాతం) భారత్ వినియోగించుకుంది. విదేశీసహాయం నిమిత్తం సోవియట్ యూనియన్ కేటాయించిన అనంతరం, (రిటన్ రు 1,004/. కోట్లు పశ్చిమ జర్మనీ రు. 849 కోట్ల విదేశీసహాయం నిమిత్తం కేటాయించాయి.

భారత దేశంలోని 80 శాతం స్వంత వనరులపై ఆధారపడి, ఆర్థికాభివృద్ధి జరిగిందనీ, మిగతా అభివృద్ధి విదేశీ సహాయంపై ఆధారపడి జరిగిందనీ ఆ పత్రంలో తెలిపారు.

మొత్తంసోషలిస్టుదేశాలువిదేశాలసహాయం నిమిత్తం రు. 1 288 కోట్లు కేటాయించాయి. పై మొత్తంలో భారతదేశం యిప్పటివరకు రు. 70.3 కోట్లు అంటే మొత్తం విదేశీ సహాయంలో 6.6 శాతం వినియోగించుకుంది.

అదే సమయంలో తెకోస్లొవేకియా రు. 97 కోట్లు, పోలెండు రు. 67 కోట్లు భారత్‌కు కేటాయించాయి. ఇప్పటివరకు పై సహాయంలో భారత్ రు. 66 కోట్లు, రు. 28 కోట్లు వినియోగించుకుంది.

విదేశీ సహాయం నిమిత్తం యుగోస్లావియా కేటాయించిన రు. 29 కోట్లు పూర్తిగా వినియోగించుకుంది మొత్తం విదేశీ సహాయంలో యీ మొత్తం 0.2 శాతం మాత్రమే.

హంగరీ రు. 13 కోట్లు, బల్గేరియా రు. 11 కోట్ల సహాయం నిమిత్తం కేటాయించాయి అయితే భారత్ యీ మొత్తాల నుండి కొద్దిగా కూడా వినియోగించుకోలేదు.

(ఐ. పి. ఏ.)

కేరళలో సోషలిస్టు పార్టీలు విలీన మయ్యే సమస్య ఈ నెల 25 న చర్చలు

కోజికోడ్, మే 15

కేరళలో సోషలిస్టుపార్టీలన్నీ విలీనమయ్యే విషయాన్ని గురించి ఈ నెల 25 వ తేదీన కోజికోడ్‌లో వివిధ పార్టీ ప్రతినిధులు సమావేశమై చర్చలు జరుపుతారని కేరళ బి. యస్. పి కార్యదర్శి శ్రీ కె. రుస్తి రామకురూప్ నేడిక్కడ చెప్పారు.

విలీనంపై ఈ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారని ఆయన చెప్పారు. సమావేశానికి యస్. యస్. పి; కె. టి పి; కె. యస్. పి; పి. ఎస్. పి ల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. పై పార్టీల నాయకులు అదే రోజు జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని ఆయన చెప్పారు.

బెంగాల్ అసెంబ్లీకి ఉపఎన్నికలు జూన్ 6 వ తేదీన

కలకత్తా, మే 15

పశ్చిమ బెంగాల్ శాసన సభకు వచ్చే నెల 6వ తేదీన ఎన్నికలు జరిగే 4 నియోజక వర్గాలలోనూ నియోజకవర్గాలలో మార్క్సిస్టు పార్టీ సంయుక్త, అధికారంలో వున్న ప్రజాతంత్ర మిశ్రమ సంయుక్తల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

బర్ధాన్ జిల్లాలోని ఉత్తరి, కలకత్తాలోని షిబపుఖార్, తొలా బాగన్‌లలో ముఖాముఖి పోటీ జరుగుతుంది.

డమ్‌డమ్ నియోజకవర్గంలో మాత్రం త్రిముఖ పోటీ జరుగుతుంది.

జంషెడ్‌పూర్ జరుగుతున్న చేనేత వారోత్సవాలలో 6.5.71న నృత్య ప్రదర్శనలిచ్చిన కుమారి ఉమ, సుమ

50 మంది పాకిస్తాన్ సైనికుల వధ: రాజ్‌సాహి జిల్లా దాడులలో

కలూర్‌ఘాట్ (పశ్చిమదినాజ్‌పూర్), మే 15

రాజసాహి జిల్లాలో గెరిల్లా దళాలు వివిధ రంగాలలో వున్న పాక్ సైనికులపై మెరుపు దాడులు జరిపి 50 మందిని వధించాయి.

మే 11 వ తేదీ అర్ధరాత్రి పాక్ సైనికులపై విప్లవయోధులు మెరుపుదాడులు జరిపారు.

జిల్లాలోని పట్టణాలపై విముక్తి దళాలు యీ విధమైన మెరుపుదాడులు జరపడంతో భీతి చెందిన పాకిస్తాన్ సైనికులు నివక్షణారహితంగా ప్రజలపై అత్యాచారాలకు పూనుకుంటున్నారు.

పాక్ సైనికులకు సమాచారం అందిస్తున్న ద్రోహులను కాల్చివేసేందుకు విప్లవయోధులు ప్రయత్నిస్తున్నారు. దీనితో భీతి చెందిన యీ ద్రోహులు పట్టణాలకు అత్యంత సమీపంగావున్న గ్రామాలలో తలదాచుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

బంగ్లాదేశ్ కొయిరా అవుట్‌పోస్ట్‌వద్ద మే 12 న జరిగిన ఘర్షణలలో పాక్ సైనికులు తీవ్రమైన నష్టానికి గురయ్యారు. కొయిరా అవుట్‌పోస్ట్‌కు చేరేందుకు ప్రయత్నిస్తున్న పాక్ సైన్యానికి విప్లవ సేనలు అడ్డుతగిలి ఎదురుదాడి జరిపాయి. ఈ పోరాటంలో 12 మంది పాక్ సైనికులు వధింపబడ్డారు. ఒక విప్లవ యోధునికి గాయాలు తగిలాయి.

ఆహార కొరత వాస్తవమని పాక్ అంగీకారం

రవాణా సౌకర్యాలకు తీవ్రమైన విఘాతం ఏర్పడటంతో తూర్పు బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఆహార కొరత ఏర్పడిందని పాకిస్తాన్ అంగీకరించింది.

తూర్పుబెంగాల్ సైనిక గవర్నరుగా వ్యవహరిస్తున్న టిక్కాఖాన్ అనే పేరుగల వ్యక్తి చేసిన ప్రకటనను పాకిస్తాన్ రేడియో ప్రసారంచేసింది.

రవాణా సౌకర్యాలు విచ్ఛిన్నం కావటం వలన కొన్ని ప్రాంతాలలో ఆహార పదార్థాల కొరత ఏర్పడిందని ఆయన తన ప్రకటనలో తెల్పారు. అయితే కరువు పరిస్థితి ఏర్పడలేదన్నారు.

తూర్పుబెంగాల్లో పారిశ్రామిక ఉత్పత్తిని తిరిగి ప్రారంభించాలనే పేరుతో పరిశ్రమలను యితరులకు ధారాదత్తం చేయాలని పాక్ సైనిక అధికారులు ప్రయత్నిస్తున్నారు.

టిక్కాఖాన్ అనే పేరుగల వ్యక్తి ఢాకా శాంతి యిద్దరు వ్యక్తికా విలేకరులకు శుక్రవారంనాడు యిచ్చిన ఇంటర్వ్యూలో యిది స్పష్టమైంది.

రు. 3 లక్షల విరాళం

నార్వే శరణార్థుల మండలిచే

న్యూఢిల్లీ, మే 15

బంగ్లాదేశ్ సహాయ నిధికై నార్వేశరణార్థుల మండలి కేంద్రసహాయక కమిటీకి మూడు లక్షల క్రోనర్లను విరాళంగా పంపింది. ఇది దాదాపుగా రు. 3 లక్షలతో సమానం.

నార్వే రెడ్‌క్రాస్‌ద్వారా యింతకుముందు మూడు లక్షల క్రోనర్లను భారత్ రెడ్‌క్రాస్‌కు శరణార్థుల సహాయానికై పంపించారని. ఈ 6 లక్షల క్రోనర్లుకాక పరో లక్ష క్రోనర్లను కూడా నార్వే పంపింది.

శరణార్థులకై 28 టన్నుల ఎండు చేప లనుగూడ ఒక విమానంద్వారా నార్వే పశ్చిమ బెంగాల్‌కు పంపింది.

95 శరణార్థుల కుటుంబాలకు ఇండోర్ పట్టణంలో ఉపాధి

బంగ్లాదేశ్ నుండి వచ్చిన 95 శరణార్థుల కుటుంబాలకు ఇండోర్ పట్టణం ఉపాధి కల్పించనున్నది.

ప్రతి శరణార్థుల కుటుంబం ఇంటిస్థలం కొనుక్కునేందుకై రు 600 యిస్తారు. దానిని మెరుగుపరుచు కొనేందుకు రు. 1500 యిస్తారు ఇంటి నిర్మాణానికి అప్పుగా రు. 2000 యిస్తారు.

కేంబ్రిడ్జిలో నిరసన ప్రదర్శన

బంగ్లాదేశ్‌కు మద్దతు ప్రకటిస్తూ కేంబ్రిడ్జిలో నేడు నిరసన ప్రదర్శన జరిగింది.

పశ్చిమ పాకిస్తాన్ క్రికెట్ జట్టు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ జట్టుతో ఆట ప్రారంభించనున్న సమయంలో యీ ప్రదర్శన జరిగింది.

దాదాపు 100 మంది ప్రదర్శకులు బ్యానర్లు ధరించి బంగ్లాదేశ్‌కు అనుకూలంగాను, పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగాను నినాదాలు యిచ్చారు.

ప్రదర్శకులలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ విద్యార్థులు, కార్మికులు వున్నారు.

ప్రదర్శన జరుగుతున్న సందర్భంగా పోలీసులు పెద్ద సంఖ్యలో క్రికెట్ ఆట స్థలంవద్ద మోహరించారు.

బంగ్లాదేశ్ సహాయనిధి

న్యూఢిల్లీ, మే 15

బంగ్లాదేశ్ సహాయకమిటీకి ప్రధానమంత్రి సహాయనిధి నుండి రు. 10,19,35,242లు అందింది.

ఇందులో రు. 5 లక్షలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారాను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రు. 5 లక్షలు యిచ్చింది. మిగిలిన మొత్తం వ్యక్తులనుండి వచ్చింది.

గుజరాత్ రాజకీయ పరిస్థితిపై సమీక్ష

న్యూఢిల్లీ, మే 15

గుజరాత్ రాజకీయ పరిస్థితిపై కాంగ్రెస్ కేంద్ర నాయకులు నేడిక్కడ సమీక్షించారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యతోపాటు కాంగ్రెస్ ప్రధానకార్యదర్శులు శ్రీ యస్. డి. శర్మ, చంద్రజిత్ యాదవ్, కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌లు చర్చలలో పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఒక వ్యక్తి మృతి

తెనాలి, మే 16

తెనాలి తాలూకా గోవాడ గ్రామ పశ్చిమ పాన తాళచెరువు ప్రాంతంలో యీనెల 14వ తేదిన పిడుగుపాటుకు ఒక వ్యక్తి మృతి చెందాడు.

మృతిచెందిన వ్యక్తి వయస్సు సుమారు 50 సంవత్సరాలు. ఎండుంపుల్ల నోటిలో పుండగానే యితను పిడుగుపాటుకు భయపడి మరణించాడు. 14 వ తేదీ ఉదయాన గోవాడ గ్రామ ప్రాంతంలో భారీవర్షం కురిసింది.

సోషలిస్టు పరివర్తన

రఘునాథరెడ్డి వివరణ

మద్రాసు, మే 16

పెట్టుబడిదారీ విధానానికున్న దుష్టబద్ధ పునాదులను తొలగించకుండా శాంతియుత పద్ధతులద్వారా సోషలిస్టు పరివర్తన సాధించలేమని కేంద్ర కంపెనీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ అన్నారు.

కాంగ్రెస్ సోషలిస్టు పోరం సదస్సు సందర్భంగా శ్రీ రెడ్డి యిక్కడకు వచ్చారు.

సోషలిస్టు పరివర్తనను గురించి మాట్లాడేముందు అన్ని, నిత్యావసరాలు మొదలగు సమస్యలపై రాష్ట్రాంగాన్ని సవరించాలని శ్రీ రెడ్డి ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

కమ్యూనికేషన్ల అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 16

అంతర్జాతీయ కమ్యూనికేషన్ల అభివృద్ధి ప్రపంచ దేశాలమధ్య సహకారానికి నిదర్శనమని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ హెచ్. యన్. బహుగుణ అన్నారు.

అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్ల దినోత్సవ సందర్భంగా ఆకాశవాణిలో ప్రసంగిస్తూ శ్రీ బహుగుణ పై విధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిషర్స్, అండ్ బుక్ సెల్లర్స్
ద్వితీయ మహాసభ
తిరుపతిలో "హోటల్ భీమాస్" నందు
23-5-1971 వ తేదీ ఆదివారం ఉదయం గం॥ 9.00 లకు ప్రారంభం.
సభ్యులందరూ తప్పక హాజరై మహాసభను జయప్రదం చేయగోర్తాను.
కార్యదర్శి:
ది పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్ అసోసియేషన్,
ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (రిజిస్టర్డ్)
విజయవాడ-2

తాజావార్త
ఇప్పుడు నెలకు రు. 10/-లు చెల్లించి వాయిదా పద్ధతిని ప్రసిద్ధిచెందిన 1971 మోడల్, పెదర్ వుడ్, ఓల్ ఫోర్ట్ 4 బ్యాండ్ల ట్రాన్సిస్టర్ గోల్డెన్ క్యాపిసిటీలోరంగులైటు బిగించిందికొనండి. 3 సంవత్సరాలు గ్యారంటీ. దర రు 260/-లు తగ్గించబడినది. కొనుగోలు దారులు వారి పూర్తిపేరు, పరిపూర్ణమైన అడ్రసు ఇంగ్లీషులో పంపండి. వస్తువులు పార్సిల్‌ద్వారా పంపబడును.
WIRELESSCORPORATION(v.a.)Gandhinagar, DELHI-31

ఆంధ్రదేశమంతటా
మే 19 విడుదల
లక్ష్మీకళాచిత్ర వారి
రైతుబిడ్డ
దర్శకత్వం: బి.ఏ.సుబ్బారావు
నిర్మాత: కోట్ల వెంకట్రామయ్య
నిర్వహణ మేడావెంకటరమణమూర్తి



VIJAYA STUDIO Kelma
ఎంబిసీవారులు ఆంధ్రా విజయా కంబైన్స్, సీడీఓ: బలరామ పిక్చర్స్, సైజాం: ఎస్.ఎస్.ఏ.పి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్. విజయవాడ-1. R. No. 1138/57